


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 14 ఫిబ్రవరి 2026 | 15 పేజీలు




# కరీంనగర్ కార్పొరేషన్‌లో

# వికసించిన కమలం

| | | |
|---|---|---|
| బిజెపి | : | 30 |
| కాంగ్రెస్ | : | 14 |
| బిఆర్ఎస్ | : | 09 |
| స్వతంత్రులు | : | 08 |
| ఎంఐఎం | : | 03 |
| ఎఐఎఫ్‌బి | : | 02 |
| మొత్తం | : | 66 |

- మ్యాజిక్ ఫిగర్ దిశగా బీజేపీ...
- స్వతంత్రుల మద్దతుతో మేయర్ పీఠంపై దృష్టి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కీలక ఆధిక్యాన్ని సాధించి రాజకీయ సమీకరణాలను మార్చింది. మొత్తం 66 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 30 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 33 కాగా, స్వతంత్రులు, ఇతర మిత్ర బలగాల మద్దతుతో ఆ సంఖ్యను అందుకునే దిశగా బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. 2లో

## రామగుండం బల్దియా ఎన్నికల్లో

# కాంగ్రెస్ ఘన విజయం

- 60 లో 38 సీట్లతో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ
- బీఆర్ఎస్ -13, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-6, బిజెపి-1, సిపిఐ-1, ఇండిపెండెంట్ ఒకరు

సూర్య-గోదావరిఖని: (వివరాలు లోపలి పేజీల్లో)



## జగిత్యాల హస్తగతం

జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల్లో డీలా పడ్డ ఎమ్మెల్యే వర్గం పుంజుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 23 |
| బిఆర్ఎస్ | : | 04 |
| బిజెపి | : | 06 |
| స్వతంత్రులు | : | 15 |
| ఎంఐఎం | : | 02 |
| మొత్తం | : | 50 |

## చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 10 |
| బిజెపి | : | 03 |
| బిఆర్ఎస్ | : | 01 |
| మొత్తం | : | 14 |

## హస్తం ఖాతాలో హుజూరాబాద్

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 16 |
| బిజెపి | : | 05 |
| బిఆర్ఎస్ | : | 08 |
| స్వతంత్రులు | : | 01 |
| మొత్తం | : | 30 |

## జమ్మికుంటలో బిఆర్ఎస్ అధిక్యం

| | | |
|---|---|---|
| బిఆర్ఎస్ | : | 12 |
| కాంగ్రెస్ | : | 10 |
| బిజెపి | : | 04 |
| స్వతంత్రులు | : | 03 |
| ఎఐఎఫ్‌బి | : | 01 |
| మొత్తం | : | 30 |

## సిరిసిల్లలో కారు జోరు

| | | |
|---|---|---|
| బిఆర్ఎస్ | : | 27 |
| కాంగ్రెస్ | : | 06 |
| బిజెపి | : | 05 |
| స్వతంత్రులు | : | 01 |
| మొత్తం | : | 39 |

## పెద్దపల్లిలో హస్తం పట్టు

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 27 |
| బిజెపి | : | 01 |
| బిఆర్ఎస్ | : | 01 |
| ఎఐఎఫ్‌బి | : | 05 |
| స్వతంత్రులు | : | 02 |
| మొత్తం | : | 36 |

## సుల్తానాబాద్‌లో కాంగ్రెస్ ప్రభంజనం

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 12 |
| బిజెపి | : | 01 |
| బిఆర్ఎస్ | : | 01 |
| ఎఐఎఫ్‌భి | : | 01 |
| మొత్తం | : | 15 |

## మంథనిలో కాంగ్రెస్ జోరు

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 11 |
| బిఆర్ఎస్ | : | 01 |
| స్వతంత్రులు | : | 01 |
| మొత్తం | : | 13 |

## వేములవాడ హస్తగతం

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 13 |
| బిఆర్ఎస్ | : | 05 |
| బిజెపి | : | 08 |
| స్వతంత్రులు | : | 02 |
| మొత్తం | : | 28 |

## రాయికల్‌లో బిజెపి హవా

| | | |
|---|---|---|
| బిజెపి | : | 05 |
| కాంగ్రెస్ | : | 03 |
| బిఆర్ఎస్ | : | 03 |
| స్వతంత్రులు | : | 01 |
| మొత్తం | : | 12 |

## ధర్మపురిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

- చాలెంజ్ చేసి విజయం సాధించిన మంత్రి అడ్లూరి
- 15 స్థానాలకు 15 కాంగ్రెస్ కైవసం

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 15 |
| మొత్తం | : | 15 |

## మెట్‌పల్లి బీజేపి జోరు

| | | |
|---|---|---|
| బిజెపి | : | 10 |
| కాంగ్రెస్ | : | 06 |
| బిఆర్ఎస్ | : | 06 |
| స్వతంత్రులు | : | 04 |
| మొత్తం | : | 26 |

## కోరుట్ల హస్తగతం

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | : | 18 |
| బిఆర్ఎస్ | : | 08 |
| బిజెపి | : | 06 |
| స్వతంత్రులు | : | 01 |
| మొత్తం | : | 33 |

# చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా

**- ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యూహం - మెజారిటీ 10 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్**

**- మూడు స్థానాలకే పరిమితమైన బిజెపి - ఒకే స్థానం దక్కించుకున్న బిఆర్ఎస్**

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు**

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వ్యూహరచన నూటికి నూరు శాతం ఫలించింది, ఏ పార్టీ పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీ సొంతగా పురపాలక సంఘాన్ని కైవసం చేసుకునే మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంది, చొప్పదండి పట్టణంలో 14 వార్డులు ఉండగా 10 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు, కాగా, బిజెపి అభ్యర్థులు మూడు స్థానాలలో, బిఆర్ఎస్ పార్టీ ఒకే ఒక్క అభ్యర్థి స్థానాన్ని దక్కించుకున్నారు, ఇదిలా ఉండడగా , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కొందరు తమ వార్డులలో డిపాజిట్ కూడా దక్కలేని పరిస్థితి నెలకొంది, విజయం సాధించిన వారిలో చొప్పదండి ఒకటవ వార్డులో పోటీచేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్లూరి సరిత శ్రీనివాస్






409 ఓట్లు తో గెలుపొందారు, రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొట్టే సునీత అశోకు 367 ఓట్లు, మూడవ వార్డులో బిజెపి పార్టీకి చెందిన చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ 483 ఓట్లు, నాలుగవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన కనమల్ల రాజశేఖర్ 374 ఓట్లు, ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్లూరి అనూష 542 ఓట్లు ,ఆరవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓలుగొత్తుల సురేష్ 471 ఓట్లు, ఏడవ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కొత్త సుమలత గంగారెడ్డి 558 ఓట్లు, 8వ వార్డులో బిజెపి పార్టీకి చెందిన రాజన్న రాజు 350 ఓట్లు, తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం రాజేందర్రెడ్డి 281 ఓట్లు, పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం సుజిత్ రెడ్డి 454 ఓట్లు, 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల వెంకటేష్ 576 ఓట్లు, 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ 399 ఓట్లు, 13వ వార్డులో బిజెపి అభ్యర్థి జిట్టా మంద కుమార్ 309 ఓట్లు, 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ 587 ఓట్లతో విజయం సాధించారు, ఇదిలా ఉండగా,గెలుపొందిన అభ్యర్థులు ఈనెల 16న పాలకవర్గాన్ని ఎన్నుకొనున్నారు.



# కరీంనగర్ కార్పొరేషన్‌లో వికసించిన కమలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తాజా ఫలితాల ప్రకారం బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, ఎంఐఎం 3, ఏఐఎఫ్‌బీ 2 స్థానాలు సాధించాయి. అదనంగా 8 మంది స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించడం కార్పొరేషన్ పాలనలో కీలకంగా మారింది. స్వతంత్రుల మద్దతు ఎటు వైపు మొగ్గుతుందన్నదే ఇప్పుడు మేయర్ ఎన్నికలో నిర్ణయాత్మకంగా మారనుంది. ఈ విజయానికి కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన విస్తృత ప్రచారం, బూత్ స్థాయి కార్యాచరణ, స్థానిక సమస్యలపై పార్టీ దృష్టి ప్రధాన కారణాలుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణుల సమన్వయం, ఓటర్లను ఆకర్షించే ప్రచార వ్యూహాలు బీజేపీకి అనుకూలంగా మారినట్లు భావిస్తున్నారు. ఫలితాల అనంతరం బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కార్పొరేషన్‌లో స్థిరమైన పాలన అందించేందుకు స్వతంత్రులతో చర్చలు జరిపి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభమైనట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా రాజకీయ సమీకరణాలపై దృష్టి సారిస్తున్నాయి. త్వరలో జరగనున్న మేయర్ ఎన్నిక నేపథ్యంలో నగర రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారాయి. కరీంనగర్ పట్టణ అభివృద్ధికి బలమైన పాలన అందిస్తామని బీజేపీ నాయకత్వం ప్రకటిస్తుండగా, స్వతంత్రుల నిర్ణయం కార్పొరేషన్ భవిష్యత్ దిశను నిర్ణయించనుంది. ప్రస్తుతం నగర రాజకీయ వర్గాల్లో మేయర్ పీఠం చుట్టూ చర్చలు హాట్‌టాపిక్‌గా మారాయి.

# రామగుండం బల్దియా ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

**- 60 లో 38 సీట్లతో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ - బీఆర్ఎస్ -13, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-6, బిజెపి-1, సిపిఐ-1, ఇండిపెండెంట్ ఒకరు**

**- మాజీ మేయర్ అనిల్ కుమార్ కు షాక్ ఇచ్చిన 41 వ డివిజన్ ఓటర్లు**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 60 డివిజన్ లకు జరిగిన పోటీలో కాంగ్రెస్ పార్టీ 38 సీట్లను కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. 31 సీట్ల మేజిక్ ఫిగర్‌ను సులభంగా దాటడంతో, పాలక మండలి ఏర్పాటు దాదాపు ఖరారైంది. మొత్తం 60 డివిజన్ లలో గెలుపొందిన అభ్యర్థుల జాబితాను శుక్రవారం సాయంత్రం ఎన్నికల అధికారులు వెల్లడించారు. వివిధ రిజర్వేషన్ కేటగిరీలలో జరిగిన పోటీలో పలు పార్టీల అభ్యర్థులు విజయాన్ని సొంతం చేసుకున్నారు. డివిజన్ ల వారీగా గెలిచిన అభ్యర్థులు వివరాలను పరిశీలిస్తే మొదటి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడిపెల్లి విజయ ఏకగ్రీవం ఆయన విషయం తెలిసిందే.



రెండవ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంగళ బాబు, మూడవ డివిజన్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై పోటీ చేసిన వడ్లూరి రవి 1034 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందారు. నాలుగవ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంకనాల మౌనిక, ఐదవ డివిజన్ లో మాటూరి సత్యప్రసాద్, ఆరవ డివిజన్ లో బిఆర్ఎస్ అభ్యర్థి శ్యామనీ ఆవుల, ఏడవ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి వేగోలపు రమాదేవి-గంగ శీను, 8వ డివిజన్ లో సింహం గుర్తుపై పోటీ చేసిన పార్లపల్లి పుష్పలత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై గెలుపొందారు. 9వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి తాళ్లపెల్లి యుగంధర్, 10వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి అడ్డాల గట్టయ్య, 11వ డివిజన్ లో సింహం గుర్తుపై పోటీ చేసిన రమ్య కరెంగుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై ఘనవిజయం సాధించారు. అలాగే 12వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ బాబూమియా, 13వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి చుక్కల లావణ్య, 14వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి శంకర్ నాయక్, 15వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి బుర్ర శశికళ కాంగ్రెస్ అభ్యర్థి పై 59 ఓట్ల తేడాతో గెలుపొందారు. 16 వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి రమ మండల కాంగ్రెస్ అభ్యర్థి భాగ్యలక్ష్మి పై 43 ఓట్ల తేడాతో గెలుపొందారు. 17వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి స్వరూప, 18వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి దేవనపల్లి చక్రపాణి, 19వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి మారెల్లి సుశీల, 20వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి తాళ్ల చిన్న రాజయ్య సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ రెడ్డి పై 27 ఓట్ల తేడాతో గెలుపొందారు. 21వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుల స్వరూప, 22 లో కాంగ్రెస్ అభ్యర్థి కన్నూరి భాగ్యలక్ష్మి, 23లో కాంగ్రెస్ అభ్యర్థి బెంద్రం సునీత-రాజిరెడ్డి, 24వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి కొలాని కవిత, 25వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి సతీష్ సిరిశెట్టి గెలుపొందారు. 26వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి బదావత్ నర్సమ్మ సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై 53 ఓట్ల తేడాతో గెలుపొందారు. 27వ డివిజన్ లో స్వతంత్ర అభ్యర్థి ఆయేషా ఖానం సమీప కాంగ్రెస్ అభ్యర్థి అమ్రిన్ ఫాతిమా పై 29 ఓట్ల తేడాతో గెలుపొందారు. 28వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి దారంగుల కుమార్, సింహం గుర్తుపై పోటీ చేసిన బద్రి రాజన్న పై కేవలం 14 ఓట్ల తేడాతో గెలుపొందారు. 29వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి నిమ్మరాజుల రజిని, 30 లో కాంగ్రెస్ అభ్యర్థి ఇస్సంపెల్లి అంజులు, 31 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహెదా, 32వ డివిజన్ లో బిజెపి అభ్యర్థి మమత తోట సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమాదేవి పై 162 ఓట్ల తేడాతో గెలుపొందారు. 33వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి మెరుగు భూలక్ష్మి, 34 లో కాంగ్రెస్ అభ్యర్థి స్వప్న ప్రియా, 35 లో కాంగ్రెస్ అభ్యర్థి జంగపల్లి రామాదేవి రమ, 36వ డివిజన్ లో కాంగ్రెస్ కల్వల పద్మావతి, 37లో మీర్జా ఫజల్ బేగ్ (కాంగ్రెస్), 38 లో నెలకంటి రాము (కాంగ్రెస్), 39వ డివిజన్ లో తిప్పారపు మానస (కాంగ్రెస్) గెలుపొందారు.

అదేవిధంగా 40వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి కజంపురం జయప్రద సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆడెపు తార పై 287 ఓట్ల తేడాతో గెలుపొందారు. 41 వ డివిజన్ లో సిపిఐ అభ్యర్థి మార్కాపురి సూర్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పై 119 ఓట్ల తేడాతో విజయం సాధించడం అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే 42వ డివిజన్ లో కావ్య పాతపెల్లి (కాంగ్రెస్), 43 లో దొంత శ్రీనివాస్ (కాంగ్రెస్), 44 వ డివిజన్ లో సింహం గుర్తుపై పోటీ చేసిన కర్రావుల దాడి రాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాజుల కిరణ్ పై 264 ఓట్ల తేడాతో గెలుపొందారు. అదేవిధంగా 45వ డివిజన్ లో కౌటం సతీష్ (కాంగ్రెస్), 46వ డివిజన్ లో మహంకాళి స్వామి (కాంగ్రెస్), 47 లో దాసరి సాంబమూర్తి (కాంగ్రెస్), 48 లో రేణుకుంట్ల నిర్మలాదేవి (కాంగ్రెస్), 49 లో సాగి సంతోష్ కుమార్ (కాంగ్రెస్), 50 లో దూళికట్ట సతీష్ (కాంగ్రెస్) గెలుపొందారు. 51వ డివిజన్ లో బీఆర్ఎస్ ఆకారపు రేఖ (బీఆర్ఎస్), 52 లో సింహం గుర్తుపై పోటీ చేసిన చీదురాల నాగరాజు, 53 లోగట్ల రమేష్ (కాంగ్రెస్), 54 లో మహమ్మద్ ముస్తఫా (కాంగ్రెస్), 55వ డివిజన్ లో కరక పద్మజ (బీఆర్ఎస్), 56 లో కొమ్ము స్వప్న (కాంగ్రెస్), 57 లో పాతపెల్లి ఎల్లయ్య (కాంగ్రెస్), 58 లో మేకల సమ్మయ్య (బీఆర్ఎస్), 59 లో సింహం గుర్తుపై పోటీ చేసిన బాలసాని తిరుపతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సన ఫక్రుద్దీన్ పై కేవలం రెండు ఓట్ల తేడాతో గెలుపొందారు. 60 వ డివిజన్ లో అందరూ అనుకున్నట్టుగానే బీఆర్ఎస్ అభ్యర్థి మేకల శారద సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వప్న పై 89 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తంగా 60 డివిజన్ లలో ఫలితాలు వెల్లడికాగా, కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాల్లో విజయాన్ని నమోదు చేసుకుంది. రామగుండం నగరపాలక సంస్థ ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానిక స్థాయిలో ఈ విజయం కాంగ్రెస్‌కు మానసిక బలాన్ని ఇచ్చినట్టే, ఇతర పార్టీలకు పునర్వ్యవస్థీకరణ అవసరాన్ని గుర్తు చేసింది. మొత్తంగా నగరపాలక సంస్థపై హస్తం జెండా ఎగురవేయునుంది. ఇప్పుడు ప్రజల అభివృద్ధి ఆశల్ని నెరవేర్చడం పాలకుల ముందున్న ప్రధాన బాధ్యత.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల




# కారుదే జోరు – హస్తం బేజారు

**- ముచ్చటగా మూడోసారి సిరిసిల్ల మున్సిపల్ బిఆర్ఎస్ కైవసం - ఏకపక్షంగా సిరిసిల్ల ఓటర్ తీర్పు**
**- గతం కంటే ఎక్కువ వార్డులో బిఆర్ఎస్ గెలుపు - అధికారం కంటే అభివృద్ధికి ఓటు**
**- 27 బిఆర్ఎస్ ఆరు కాంగ్రెస్ అయిదు బిజెపి ఒక ఇండిపెండెంట్ అభ్యర్థుల గెలుపు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కారు జోరుకు హస్తం బేజారు అయింది. మున్సిపల్ పై ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ జెండా ఎగరనుంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక శాసనసభ్యుడు కేటీఆర్ అడ్డాగా పేరుపడ్డ సిరిసిల్ల పట్టణం మరోసారి గులాబీమమైంది. ఎవరు అవునన్నా, కాదన్నా సిరిసిల్ల పట్టణాన్ని అభివృద్ధి చేసిన కేటీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గతంలో కంటే ఎక్కువ సీట్లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారు. శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌లో ప్రజలు ఏకపక్షంగా తీర్పునిచ్చారు.మొత్తం 39 వార్డులు ఉన్న సిరిసిల్ల మున్సిపల్ లో 27 వార్డులు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా ఆరు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు, ఐదు వార్డుల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొందగా ఒక స్థానాన్ని ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుచుకున్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు నుండి కారు జోరు ప్రారంభమైంది. అనంతరం కౌంటింగ్ లో మెజారిటీ స్థానాల్లో బిఆర్ఎస్ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 27 స్థానాలు గెలుపొందింది.

**- ప్రముఖుల గెలుపు**

గత మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి 3వ వార్డు నుండి, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ సతీమణి మంచే రేణుక 30వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థులుగాగెలుపొందారు.

**- సిరిసిల్ల మున్సిపల్‌లో గెలుపొందిన అభ్యర్థులు వీరే:**

1వ వార్డ్ బూర బాలమల్లు బిఆర్ఎస్, 2వ వార్డ్ వేముల రాములు బిఆర్ఎస్, 3వ వార్డ్ జిందం కళా బిఆర్ఎస్ 4వ వార్డ్ లాయక్ సుల్తానా కాంగ్రెస్,5వ వార్డ్ దార్నం అరుణ బిఆర్ఎస్, 6వ వార్డ్ దూడం రజిని బిఆర్ఎస్, 7వ వార్డ్ ఎర్రం వెంకట్రాజం బిజేపి,8వ వార్డ్ లింగంపెల్లి భాగ్యరక్ష్మి బిఆర్ఎస్,9వ వార్డ్ దొంతరవేని కళ్యాణి బిఆర్ఎస్,10వ వార్డ్ బొల్గం వైష్ణవి ఇండిపెండెంట్,11వ వార్డ్ మామిడాల మహేష్ బిజేపి,12వ వార్డ్ మొగిలి నాగరాజు బిఆర్ఎస్ 13 వార్డ్ బుర్ర నారాయణ బిఆర్ఎస్, 14వ వార్డ్ వెంగళ లీల కాంగ్రెస్,15వ వార్డ్ కూర భాగ్యలక్ష్మి బిఆర్ఎస్,16వ వార్డ్ గుడ్ల శ్రీనివాస్ బిఆర్ఎస్,17వ వార్డ్ గుండ్లపల్లి నీరజ బిఆర్ఎస్, 18వ వార్డ్ మేర్గు శ్రీనివాస్ బొదు కాంగ్రెస్, 20వ వార్డ్ సాగాల హరిప్రసాద్ బిఆర్ఎస్,21వ వార్డ్ ఎలుక వెంకటేశం బిఆర్ఎస్,22వ వార్డ్ గంగరాజు కాంగ్రెస్,23వ వార్డ్ ఆడెపు చంద్రకళ కాంగ్రెస్,24వ వార్డ్ బుర్ర మల్లికార్జున్ బిఆర్ఎస్, 25వ వార్డ్ బింగి రాంబాబు బిఆర్ఎస్, 26వ వార్డ్ నెల్లుట్ల నరేశ్ బిఆర్ఎస్, 27వ వార్డ్ కాసర్ల పద్మ బిఆర్ఎస్, 28వ వార్డ్ అడిశర్ల రూప బిఆర్ఎస్, 29వ వార్డ్ గెంట్యాల శ్యామల బిఆర్ఎస్, 30వ వార్డ్ మంచె రేణుక బిఆర్ఎస్ 31వ వార్డ్ పాశికంటి రమ్య బిఆర్ఎస్, 32వ వార్డ్ కూరపాటి శ్రీశైలం కాంగ్రెస్, 33వ వార్డ్ కొండ వర్షిణి బిజేపి,34వ వార్డ్ దార్ల సందీప్ బిఆర్ఎస్, 35వ వార్ బత్తుల రమేశ్ బిఆర్ఎస్ 36వ వార్డ్ కల్లూరి రేణుక, 38వ వార్డ్ రిక్కుమల్లె రజిత, బిఆర్ఎస్ 39వ వార్డ్ ఆకుల స్వప్న కృష్ణ బిఆర్ఎస్.







## భారత కోకిల సరోజిని నాయుడు జయంతి

**సూర్య చందుర్తి**




చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో భారత కోకిల సరోజినినాయుడు జయంతి కార్యక్రమం ఘనంగా జరిగినది వారి చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ సరోజినీ నాయుడు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు, గొప్ప వక్త సరోజినీ నాయుడు జయంతిని నేడు దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.అని భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు తన కవిత్వం ద్వారా దేశభక్తి భావాలను ప్రజల్లో నింపారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆమె చేసిన సేవలు అనన్యసామాన్యమైనవి. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వ్యవహరించిన తొలి భారతీయ మహిళగా, అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్ర తొలి మహిళా గవర్నర్‌గా ఆమె చరిత్ర సృష్టించారు. స్త్రీల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సరోజినీ నాయుడు జీవితం నేటి యువతకు ధైర్యం, దేశభక్తి, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందిఅని అన్నారు.

## క్యాంపుకు తరలిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

**సూర్య సిరిసిల్ల టౌన్**




మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధిం చిన భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు తెలంగాణ భవనం నుండి క్యాంప్‌కు తరలి వెళ్లారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన 27 మంది టిఆర్ఎస్ అభ్యర్థులను రెండు బస్సులలో తరలించారు.వీరిని హైదరాబాద్ శివారులోని హోటల్లో బస చేయనున్నారు.నేడు ఉదయం కేటీఆర్ వద్దకు వెళ్లి కలవనున్నారు.తిరిగి రెండు రోజుల తర్వాత ఈ నెల 16న జరిగే మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారో కార్యక్రమానికి హాజరవుతారు.తెలంగాణ భవనం నుండి రెండు బస్సులలో అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులను తరలించారు.వీరికి అన్ని ఏర్పాట్లు సిరిసిల్ల తెలంగాణ భవన్ నుండి పర్యవేక్షిస్తున్నారు.

## ప్రజలా భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి

**- సర్పంచ్ జ్యోత్స్న**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి గ్రామసభలో సర్పంచ్ అధ్యక్షతన ఏంజెండా అంశాలాపై చర్చించడం జరిగింది. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచడం గురించి చర్యలు తీసుకుంటామని అన్నారు. వేసవికాలంలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.కోతుల బెడత నివారణకై ప్రజలందరూ సహకారంతో కోతుల నివారణ చర్యలు భవిష్యత్తులో చేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై,బ్యాంకు మేనేజర్ బ్యాంక్ మోసాలు,సైబర్ నేరలపై అవగహన కలిపించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీహరి, ఏటీఎం దేవరాజు,ఉపసర్పంచ్ జక్కుల నరేష్,వార్డు సభ్యులు, సురేష్ రోజా, లావణ్య, నవనిత భగవంతం,పద్మయ్య దేవ లక్ష్మి,సంజీవ్ గోరె మియా, గ్రామ కార్యదర్శి గ్రామ పెద్దలు,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 14 ఫిబ్రవరి 2026



# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ హవా

## - పది స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ - చెరో ఆరు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్
## - నలుగురు స్వతంత్ర అభ్యర్థుల విజయం - మున్సిపల్ చైర్మన్‌పై బీజేపీ గురి..?

**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తన హవా చూపించింది. మున్సిపాలిటీలో ఏకంగా 10 స్థానాల్లో ఘన విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి పావులు కదుపుతోంది. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కంటే ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఏకంగా 10 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించడంపట్ల మెట్‌పల్లిలో సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మొత్తం 26 వార్డుల్లో బీజేపీ 10 స్థానాల్లో గెలుపొందింది. అధికార పార్టీ అయినా కాంగ్రెస్ ఆరు స్థానాల్లో, బీఆర్ఎస్ పార్టీ ఆరు స్థానాలు సాధించగా నలుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు.

**- గెలుపొందిన అభ్యర్థులు...**

ఒకటో వార్డు నుంచి ఓంకారి నవీన్ (కాంగ్రెస్), రెండో వార్డు జక్కం లక్ష్మి (బీఆర్ఎస్), మూడో వార్డు బత్తుల నరేష్ (కాంగ్రెస్), నాలుగో వార్డు పందిరి రమేష్ (స్వతంత్ర), ఐదో వార్డు పుదుకారం దివ్య కిషోర్ రెడ్డి (బీజేపీ), ఆరో వార్డు బంగారు కాళ్ల నీరజ (బీఆర్ఎస్), ఏడో వార్డు ధర్మపురి స్వరూప (బీజేపీ), ఎనిమిదో వార్డు దీవకొండ మానస (బీఆర్ఎస్), తొమ్మిదో వార్డు నుండి బొడ్ల వసుధ నాగేష్ (బీజేపీ), పదో వార్డు నునుగొండ నరేష్ (కాంగ్రెస్), 11వ వార్డు రెబ్బాసు మహేష్ (స్వతంత్ర), 12వ వార్డు సుమాయ తబుస్సమ్ (స్వతంత్ర), 13వ వార్డు గుడికందుల అజయ్ (కాంగ్రెస్), 14వ వార్డు నుంచి దొనికెల శిరీష నవీన్ (బీజేపీ), 15వ వార్డు నుంచి అరిగెల శిరీష రాకేష్ (బీజేపీ), 16వ వార్డు నుండి అరిసె వనజ మురళీ (బీజేపీ), 17వ వార్డు నుండి మైలారపు లింబాద్రి (కాంగ్రెస్), 18 వ వార్డు నుండి చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, 19వ వార్డు నుంచి బొడ్ల ఆనంద్ (బీజేపీ), 20వ వార్డు నుంచి మాసుల ప్రవీణ్ (కాంగ్రెస్), 21వ వార్డు నుంచి కాజా అజీముద్దీన్ (స్వతంత్ర), 22వ వార్డు అంగడి పురుషోత్తం (బీఆర్ఎస్), 23వ వార్డు నుంచి కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్ (బీజేపీ), 24వ వార్డు నుంచి పూదరి జ్యోతి (బీఆర్ఎస్), 25వ వార్డు నుంచి ఆశ్ర ఫర్హీన (బీఆర్ఎస్), 26వ వార్డు నుంచి బొడ్ల రమేష్ (బీజేపీ) తరపున విజయం సాధించారు.

**- మున్సిపల్ చైర్మన్‌పై బీజేపీ గురి..?**

మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో పది స్థానాల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి అవసరమైన పావులు కదుపుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా ఏకంగా 10 స్థానాలు సాధించడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి మ్యాజిక్ ఫిగర్ 14 ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినవారు చైర్మన్ స్థానం ఎంపికలో కీలకం కానున్నారు. స్వతంత్ర అభ్యర్థులు మద్దతు ఇచ్చినవారు లేదా, అధికార పార్టీ కాంగ్రెస్ కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో రెండు, మూడు రోజుల్లో చైర్మన్ స్థానం భర్తీ కానుంది.

# ఘనంగా స్లేట్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## - విద్యార్థి అభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ముఖ్యం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రం బూసి లక్ష్మీనారాయణ ఫంక్షన్ హాల్ లో స్లేట్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలతో శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న,కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి,డైరెక్టర్లు తిరుపతి రెడ్డి,రాజ్యలక్ష్మిబుచ్చిరెడ్డి లు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సాధించిన ఫలితాలను పాఠశాల ఏ విధంగా అభివృద్ధి చెందింది కాలక్రమేణా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాము అనే విషయాలను అకాడమిక్ విషయాలను అన్నిటిని పాఠశాల ఫలితాలను సాధిస్తున్న విజయాలను క్లుప్తంగా వివరించారు. మిత్రులు ఇచ్చిన సహాయ సహకారాలతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2016 వ సంవత్సరంలో స్లేట్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. స్లేట్ హైస్కులు నేటికీ పది సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ఈ పది సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఓర్చుకొని తల్లిదండ్రుల సహాయంతో ఇంతవరకు వచ్చామని వివరించారు. పాఠశాల ప్రారంభం చేసిన నాటి నుండి పాఠశాల అసెంబ్లీలో ఎన్నో కల్చరల్ ఆక్టివిటీస్ తరగతి గదిలో నిర్వహించే బోధనా కృత్యాలను విద్యార్థులు ఏ విధంగా బోధిస్తే విద్యను సులభంగా నేర్చుకుంటారు అనే పద్ధతులను ఎప్పటికప్పుడు మేము నేర్చుకుంటూ మా ఉపాధ్యాయులు కూడా ఏ రోజుకు ఆరోజు నేర్చుకుని బోధిస్తున్నారని అన్నారు. మేము అందించిన సహాయ సహకారాలను అందిపుచ్చుకొని పాఠశాలను ఈ స్థాయిలో ఉంచారని పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్ స్వప్న రాజ్యలక్ష్మిలను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమానికి విచ్చేసి వారి పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సంతోషంగా అస్వాధించారు.

# జిల్లాలో సత్తా చాటిన కాంగ్రెస్

## - ధర్మపురి క్లీన్ స్వీప్, కోరుట్లలో పూర్తి మెజారిటీ - జగిత్యాలలో మెజార్టీ దిశగా కాంగ్రెస్
## - రాయికల్, మెట్పల్లిలో ఆధిక్యంలో బిజెపి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికలలో ధర్మపురి కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయగా, కోరుట్లలో పూర్తి మెజారిటీ సాధించి మెజార్టీ దిశగా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ సత్తా చాటింది. 15 వార్డులకుగాను పదిహేనింటిని గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. దీంతో ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని ఉంటాయి. కోరుట్ల మున్సిపాలిటీలో 33 స్థానాలు ఉండగా వాటిలో 18 కాంగ్రెస్, బిఆర్ఎస్ 8, బిజెపి ఆరు, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించగా కోరుట్ల మున్సిపాలిటీని పూర్తి మెజారిటీతో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇక జిల్లా కేంద్రమైన జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా కాంగ్రెస్ రెండు వర్గాలు కలిపి 23 సీట్లను సాధించారు. 15 స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందగా బిజెపి ఆరు స్థానాలు, టిఆర్ఎస్ నాలుగు స్థానాలు, ఎంఐఎం రెండు స్థానాలలో గెలుపొందాయి. దీంతో జగిత్యాల మున్సిపల్ పై జెండా ఎగరేయాలి అంటే కాంగ్రెస్ కు ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు అవసరం ఏర్పడింది. ఇక రాయికల్ మున్సిపాలిటీలో 12 స్థానాలు ఉండగా వాటిలో బిజెపి ఐదు స్థానాలు సాధించగా, కాంగ్రెస్ మూడు, బి.ఆర్.ఎస్ మూడు, ఒకటి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందాడు. మెట్పల్లిలో మొత్తం 26 స్థానాలు ఉండగా వాటిలో బిజెపి పది స్థానాల్లో గెలుపొందగా, కాంగ్రెస్ ఆరు, బిఆర్ఎస్ ఆరు స్థానాలు, ఇండిపెండెంట్‌లు నాలుగు స్థానాల్లో గెలుపొందారు. దీంతో మెట్పల్లిలో కౌన్సిల్‌పై జెండా ఎగరేయాలి అంటే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసే తప్పని పరిస్థితి కనబడుతోంది. ఇది ఏమైనా జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో మూడింటిని కాంగ్రెస్ దక్కించు కోవడంతో జిల్లాలోని కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి.



# నూతన అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రానికి సర్పంచ్ మంతెన చంటి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంతెన చంటి మాట్లాడుతూ ఇది గ్రామంలో ఆరో అంగన్వాడి సెంటర్ కావడం విశేషం అని, చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, వార్డు సభ్యులు, అంగన్వాడీ సీడీపీఓ మేడం పుష్పలత, పీఆర్ఏఈ వరలక్ష్మి, అంగన్వాడి టీచర్ సుమతి, వీవో అధ్యక్షులు, ఏఎన్ఎం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## - అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జిల్లాలోని వసతి గృహాల్లోని విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి పౌరులు అలాగే దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి మంచి ప్రవర్తన కలిగి ఉండి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే క్రీడల్లోనూ మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కే రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనము మౌలిక సదుపాయాలను కల్పించుటకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే ప్రతి వసతి గృహములో క్రీడ సామాగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధి అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్డివో శ్రీనివాస్ నాయక్, వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పట్టణాల్లో హస్తం పట్టు – జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

## - కారుకు క్షీణత... కమలానికి నిరాశ - హస్తం హవా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా పట్టణ ఓటర్లు ఈసారి స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తూ జిల్లాలో పూర్తి ఆధిపత్యం చాటింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుని 'హస్తం' పార్టీ పట్టు బిగించింది.

**- చెయ్యెత్తి జై కొట్టారు...**

జిల్లా వ్యాప్తంగా ఓటర్లు ఇచ్చిన తీర్పు స్పష్టంగా అదే సందేశం ఇస్తోంది. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తూ 'క్లీన్ స్వీప్' దిశగా దూసుకెళ్లింది. కార్పొరేషన్ నుంచి మున్సిపాలిటీల వరకు కాంగ్రెస్ అభ్యర్థులు ఆధిక్యం ప్రదర్శించి జిల్లా రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేశారు. జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ తో పాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్, మున్సిపాలిటీలలో మెజారిటీ స్థానాలలో హస్తం పార్టీకి ప్రజలు జై కొట్టారు. కారుతోపాటు కమలం కూడా ఈ ఎన్నికలలో పూర్తిగా డీలా పడింది.కారుకు పట్టణ ప్రాంతాల్లో గతంలో ఉన్న బలం ఈసారి కనిపించలేదు. స్థానిక నాయకత్వంలో అసమ్మతులు, అభ్యర్థుల ఎంపికపై అసంతృప్తి ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. పెద్దపల్లి మున్సిపాలిటీలో కూడా దాదాపు ఏకపక్ష ఆధిక్యం కాంగ్రెస్‌కే దక్కింది. ఇక్కడ బూత్ స్థాయి మేనేజ్‌మెంట్, యువ ఓటర్ల సమీకరణ, మహిళా వర్గాల్లో చొచ్చుకుపోయిన ప్రచారం పార్టీ విజయానికి కీలకంగా మారాయి.రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ సాధించడంతో పరిపాలనపై పూర్తి పట్టు సాధించింది.రామగుండం కార్పొరేషన్‌లో 60 డివిజన్లలో కాంగ్రెస్ 38, బిఆర్ఎస్ 13, బిజెపి 1, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 6, సిపిఐ 1, స్వతంత్రులు 1 విజయం సాధించారు.పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 వార్డులకు కాంగ్రెస్ 27, బిఆర్ఎస్ 1, బిజెపి 1, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 5, ఇండిపెండెంట్ ఇద్దరు గెలుపొందారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 15 వార్డులకు కాంగ్రెస్ 12, బిఆర్ఎస్ ఒకటి,బిజెపి 1, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 1,మంథని మున్సిపాలిటీలో 13 వార్డులకు కాంగ్రెస్ 11,బిఆర్ఎస్ 1,స్వతంత్రులు 1 గెలుపొందారు.





స్పష్టమైన మెజారిటీతో హస్తం పార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లాలో మాత్రం ప్రభావం ఏ మాత్రం చూపలేదు. జిల్లావ్యాప్తంగా 16 సీట్లను మాత్రమే గెలుచుకుంది. కమలం పార్టీ మూడు సీట్లకు మాత్రమే పరిమితమయ్యింది.అయితే జిల్లాలో ఈసారి సింహం గుర్తు పార్టీ అభ్యర్థులు కొంత మేరకు ప్రభావాన్ని చూపారు. పెద్దపల్లిలో 5, రామగుండంలో 6 సీట్లు కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా లోని కార్పొరేషన్ మూడు మున్సిపాలిటీలు క్లీన్ స్వీప్ చేయడంతో పార్టీలో నూతన ఉత్సాహం నెలకుంది.రాష్ట్ర స్థాయిలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, హామీల అమలు దిశగా తీసుకున్న నిర్ణయాలు జిల్లాలో సానుకూల ప్రభావం చూపినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లా నాయకత్వం ఐక్యంగా పనిచేయడం, అంతర్గత విభేదాలను తగ్గించుకోవడం కూడా విజయానికి బలం చేకూర్చింది.

# మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ "హస్త" గతం

**సూర్య మంథని**

మంథని మునిసిపల్ కౌన్సిల్లో జరి గిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులు 13 వార్డులకు 11 మంది గెలుపొంది మంథని మునిసిపాలి టీని హస్తగతం చేసుకున్నారు. ఒకటో వార్డు కుర్ర లింగయ్య, 2వ వార్డు నూకల కమల్, నాలుగవ వార్డు మద్ది కట్ల స్రవంతి- రమేష్, 5వ వార్డు ముస్కుల సహేందర్ రెడ్డి, 7 వార్డు జంబోజు శ్రీమతి-సమ్మయ్య,8వ వార్డు లైసెట్టి రజిత-రాజు, 9 వ వార్డు మారుపాక నిహారిక-నాగరాజు, 10వ వార్డు పెంటరీ రాజు, 11 వ వార్డు ఒడ్నాల శ్రీనివాస్, 12వ వార్డు వేముల లక్ష్మీ-సమ్మయ్య, 13వ వార్డు ఎల్లంకి వంశీధర్‌లు



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలు పొందగా, 3వ వార్డు మాచిడి రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నుంచి, 6వ వార్డు పోతారవేన శ్రీలత- క్రాంతి ఏ ఐ ఎఫ్ బి పార్టీ నుంచి ఎన్నికయ్యారని మంథని మునిసిపల్ అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మంథని మునిసిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ రెడ్డి తెలిపారు.

# రెండేళ్ల ప్రజా పాలనకు ప్రజల ఆమోద ముద్ర

## - ప్రజా ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం
## - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, మంథని**

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ గెలుపు మాత్రమే కాదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడమే అజెండాగా పెట్టుకున్న శక్తులకు ఈ ప్రజాతీర్పు ఓ చెంప దెబ్బ అని వ్యాఖ్యానించారు. ఓ వైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే,మరోవైపు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్న మా ప్రభుత్వ సంకల్పానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ఈ గెలుపు ప్రభుత్వంపై బాధ్యతను మరింత పెంచిందని, ఈ స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చిత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి తీరుతామన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా, అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు, ఈ ఎన్నికల్లో విజయం కోసం ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మార్గ నిర్దేశనంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్



కుమార్ గౌడ్ నాయకత్వంలో అహర్ని శలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ముఖ్య కార్యకర్తలకు మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ నేతకే చైర్మన్ పీఠం...


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ చైర్మన్ పీఠాన్ని సీనియర్ నాయకుడికి కేటాయించనుంది. 21వ వార్డు నుండి కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన నుగిళ్ళ మల్లయ్యకు చైర్మన్ పీఠాన్ని కట్టబెట్టనుంది. దీంతో పెద్దపల్లి మున్సిపల్ పాలన బాధ్యతలు అనుభవజ్ఞుడైన నాయకుడి చేతుల్లోకి వెళ్ళనున్నాయి. స్థానిక రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన మల్లయ్య, పార్టీ బలోపేతానికి పాటు పట్టణాభివృద్ధికి కృషి చేసిన నేతగా గుర్తింపు పొందారు. ఎన్నికల సమయంలో పార్టీ విజయానికి కృషి చేసిన సీనియర్‌గా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయనకు ఈ పదవి కేటాయించడం శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. మున్సిపల్ పాలన బాధ్యతలు అనుభవజ్ఞుడైన నాయకుడి చేతుల్లోకి వెళ్లడం ద్వారా పరిపాలనలో స్థిరత్వం, సమన్వయం పెరుగుతాయని పలువురు భావిస్తున్నారు. సీనియర్ నేతకు చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా పార్టీ లోపలి వర్గాల్లో ఐక్యత బలపడుతుందని అభిప్రాయపడుతున్నారు.పట్టణ ప్రజలు కూడా మల్లయ్య నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమస్యలపై అవగాహన, అధికారులతో సమన్వయ నైపుణ్యం, ప్రజలతో మమేకమయ్యే స్వభావం వంటి లక్షణాలు పెద్దపల్లికి అభివృద్ధి దిశగా కొత్త ఊపు తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.తాను చైర్మన్ గా ఎన్నికైన వెంటనే పట్టణంలో మౌలిక వసతుల మెరుగుదల, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ సరిదిద్దడం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మల్లయ్య తెలిపారు. పారదర్శక పరిపాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. అనుభవం, సమన్వయ నైపుణ్యం కలిగిన నాయకుడిగా ఆయన పెద్దపల్లి పట్టణానికి కొత్త దిశను చూపుతారని పట్టణ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.పెద్దపల్లి మున్సిపల్ పాలన బాధ్యతలు అనుభవజ్ఞుడైన నాయకుడి చేతుల్లోకి వెళ్లడం ద్వారా పరిపాలనలో స్థిరత్వం, సమన్వయం పెరుగుతాయని రాజకీయ పలువురు భావిస్తున్నారు. సీనియర్ నేతకు చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా పార్టీ లోపలి వర్గాల్లో ఐక్యత బలపడుతుందని అభిప్రాయపడుతున్నారు. పట్టణ ప్రజలు కూడా మల్లయ్య నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమస్యలపై అవగాహన, అధికారులతో సమన్వయ నైపుణ్యం, ప్రజలతో మమేకమయ్యే స్వభావం వంటి లక్షణాలు పెద్దపల్లికి అభివృద్ధి దిశగా కొత్త ఊపు తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# డంప్ మెన్ (ట్రిప్ మెన్) ఖాళీలకు పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రామగుండం-2వ ఏరియాలోని అర్హత గల అంతర్గత అభ్యర్థులకు డంప్ మెన్ లేదా ట్రిప్ మెన్ రెండు ఖాళీలను భర్తీ చేయుటకు 8వ కాలనీ లోని సెక్టార్ -3 సింగరేణి సీబీఎస్ఈ హైస్కూల్ లో పరీక్ష నిర్వహించారు. 23 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 21 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షకు ఆర్జీ-2 అఫిషియేట్ ఎస్ఓటు జీఎం సంతోష్ కుమార్ హాజరై పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ పరీక్ష కేంద్రానికి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ పర్యవేక్షణలో జూనియర్ ఇన్ స్పెక్టర్ పిపి రాజయ్య, షిఫ్ట్ జమేదార్ తక్కళ్ళ రాములు, ఇంటెలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈడీ డిజిఎం చంద్రశేఖర్, డివైపిఎం వంశీధర్, స్కూల్ ప్రిన్సిపాల్ సుందర్ రాజు పాల్గొన్నారు.

### భాజాప్తా చెబుతున్నా...

# హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరేస్తాం

- ఒవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కలు చేశారు
- తెలంగాణలో బీజేపీ తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేశాం
- అవినీతి, అక్రమాలకు తావులేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేసి చూపిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- బీజేపీ విజయంతో కరీంనగర్ అంతటా కాషాయ శ్రేణుల సంబురాలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"ఈ రోజు నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ.7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మలేదు. తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. "కరీంనగర్ తీర్పు స్ఫూర్తితో భాజాప్త చెబుతున్నా.... హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం."అని చెప్పారు. "ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారు. అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోంది. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు.మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం. ఈ అద్భుత అవకాశాన్ని మాకు అందించి మోదీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. ఈ సంతోషం పట్టలేనిది. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కలిసికట్టుగా పనిచేశాం. జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మార్గదర్శకత్వంలో మోదీగారి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాం అని అన్నారు.నేను ఒక సామాన్య కార్యకర్తను. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన. రెండుసార్లు కార్పొరేటర్ గా గెలిచిన. రెండుసార్లు ఎంపీగా గెలిచిన. బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించింది అని అన్నారు. కరీంనగర్ ప్రజలు బీజేపీనే నమ్మారు. నరేంద్రమోదీపై విశ్వాసంతోనే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందనే నమ్మకంతో... మోదీని చూసి బీజేపీకి ఓటేసి గెలిపించారు. ఇప్పుడు 30 సీట్లు గెలిచినం. కొన్ని కారణాలవల్ల మరో 3గురికి సీట్లు ఇవ్వలేకపోయినా కాషాయ జెండా కప్పుకుని తిరిగి గెలిచారు. మరో 3 గురు ఇండిపెండెంట్లు వస్తున్నారు. అందరూ షాక్ తినేలా ఇతర పార్టీల్లో గెలిచిన అభ్యర్థులు కూడా బీజేపీలోకి రాబోతున్నరు. మాజీ మేయర్ సునీల్ రావు కు ఫోన్ చేసి బీజేపీకి మద్దతిస్తామని స్వచ్ఛందంగా చెబుతున్నారు. వారందరి సహకారం తీసుకుంటాం. అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుపోతాం అని అన్నారు. కరీంనగర్ ఎంఐఎం కాంగ్రెస్ తో సంసారం చేస్తోంది. బీఆర్ఎస్ కు కన్ను కొట్టింది. ప్రజలు గమనించారు. గతంలో 7 సీట్లున్న ఎంఐఎంను 3 సీట్లకే పరిమితం చేశారు. ఎంఐఎం పార్టీ కార్యాలయ డివిజన్‌లో ఆ పార్టీని బద్దలు కొట్టినం. ఎంఐఎంకు ఆదరణ ఉన్న కాశ్మీర్ గడ్డ వంటి ప్రాంతాల్లోనూ బీజేపీ సత్తా చాటాం. గతంలో ఎంఐఎం అరాచకాలు చాలా చేసింది. బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసింది. వాళ్ల షాపులను, ఇండ్లను ధ్వంసం చేసినా భయపడలేదు. ధైర్యంగా వాళ్లు పోరాడారు. ఇయాళ వారి పోరాటాలు, త్యాగాలు ఫలించాయి. మొత్తం 66 డివిజన్లలో సర్వే చేసి 56 మందికి కట్టర్ బీజేపీ కార్యకర్తలకే సీట్లు ఇచ్చినం. ఇయాళ 33 మంది గెలిచారు. 100 ఓట్లలోపు తేడాతో మరో 10 మంది బీజేపీ అభ్యర్థులు ఓడిపోయారు. భాజాప్త చెబుతున్నాం... బరాబర్ గెలిచినం. ఇదంతా ప్రజల ఆశీర్వాదం. ప్రజలకు మోదీపట్ల ఉన్న ప్రేమ, విశ్వాసమే కారణం. కరీంనగర్ స్ఫూర్తితో జీహెచ్ఎంసీపైనా కాషాయ జెండాను ఎగిరేస్తాం. హైదరాబాద్ ను మూడు ముక్కలు చేసి జీహెచ్ఎంసీని రేవంత్ రెడ్డి ఒవైసీ కళ్లల్లో ఆనందం మజ్లిస్ కు రాసిచ్చారు. కాంగ్రెస్ కు అదే మరణ శాసనం కాబోతోంది. సవాల్ చేసి చెబుతున్నాం... బాజాప్తా చెబుతున్నం... హైదరాబాద్ లోని మూడు కార్పొరేషన్లలో కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం. కాషాయ కార్యకర్తలంతా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం అని అన్నారు.కష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్. బీజేపీ అభ్యర్థులను ఆదరించిన కరీంనగర్ ప్రజలకు హ్యాట్సాఫ్... నేను మహాశక్తి అమ్మవారిని నమ్ముకున్న. సేవ చేసే అవకాశం కల్పించాలని మొక్కుకున్నా. ఆ తల్లి ఆశీర్వాదం ఈ గెలుపుకు ప్రధాన కారణం. అమ్మవారి దయతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కేంద్ర నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తాం. కరీంనగర్ కార్పోరేషన్ ను ప్రక్షాళన చేస్తాం. ప్రజల వద్దకే పాలనను తీసుకెళతాం. పార్టీని నమ్ముకుని, చెప్పిన మాట విని నామినేషన్లను ఉపసంహరించుకుని పనిచేసిన బీజేపీ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలిస్తాం అని అన్నారు.



# పిచ్చి కుక్క దాడిలో పన్నెండు మందికి గాయాలు

### - పిచ్చి కుక్క స్వైర విహారం

పిచ్చి కుక్క స్వైర విహారం చేయగా పన్నెండు మందికి గాయాలైన ఘటన ఆందోళన గురిచేస్తుంది. మండలం లోని బతికేపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం పిచ్చి కుక్క దాడి చేయగా గ్రామానికి చెందిన పన్నెండు మందికి గాయాలయ్యాయి. చిన్న పెద్ద అని తేడా లేకుండా దాడి చేయగా గ్రామస్థులు అట్టి కుక్కను పట్టుకునే ప్రయత్నం చేసిన దొరకకపోవడం తో గ్రామ స్థులు భయాందోళనకు గురి అవుతున్నారు. కుక్క దాడి గురైన బాధితులు మండల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.గ్రామానికి చెందిన క్యాస అంజన అనే ఆరేళ్ల చిన్నారి రోజులానే టాక్సీ లో స్కూల్ కి వెళ్ళి టాక్సీ నుండి స్కూల్ లో దిగగానే కుక్క దాడి చేయడం తో ఆ చిన్నారి రోదనలు మిన్నంటాయి. షేక్ హైదర్ మూడేళ్ల కూతురు పై కూడా దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. చిన్న పిల్లలే కాకుండా వ్యవసాయ పనులకు వెళ్తున్న మామి డాల గంగ సాగర్ అనే యువకుడి పై కూడా దాడి చేసింది. ఒక్క రోజు పన్నెండు మందిపై కుక్క దాడి చేయడం తో ఇంకెందరు కుక్క దాడికి గురి అవుతారో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అధికారులు కుక్కల పట్ల తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్యఎండపల్లి**

మండలంలోని గోడిసెల పేటలో గ్రామంలో పద్మపాణి సోసైటీ, కరీంనగర్ వారి ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ సమక్షంలో గ్రామ పంచాయతి,కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది ,గ్రామంలోని 100 మందికి రక్త పరీక్షలు చేసి మందులు ఇప్పించారు. ఈ కార్మక్రమంలో అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవికుమార్, ఎం ఎల్ హెచ్ పి గణేష్, సూపర్వైజర్ మనోరమ, ఏఎన్ఎం వినోదాదేవి, పంచాయతీ కార్యదర్శి ఎం డి హఫీజ్,ఉపాధి హామీ సహాయకులు గజ్జెల రాజేష్, ఆశా వర్కర్లు సరళ మమత,పద్మ పాణి సూపర్వైజర్ నక్క సుదర్శన్ ,లింక్ వర్కర్ జి పద్మ,పాల్గొన్నారు.

## ఆరు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

**- సర్పంచ్ మామిడి మమత**

**సూర్య, తిమ్మాపూర్**




పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్‌వాడీల్లో చేర్పించాలని మల్లాపూర్ సర్పంచ్ మామిడి మమత అన్నారు.తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ మమత అధ్యక్షతన శుక్రవారం సభ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళల ఆరోగ్య రక్షణ కోసం చంటి పిల్లల ఎదుగుదల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాయని, అర్హులైన ప్రతిఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని మహిళలకు, గర్భిణీలకు, చంటి పిల్లల తల్లులకు, చిన్నారులకు సూచించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## "గుండి"లో "ఉచిత కంటి పరీక్ష శిబిరం"..



గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో..డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో సూర్య రామడుగు 02.రామడుగు మండలం గుండి గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో డాక్టర్అగర్వాల్స్ కంటి హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం ఉపసర్పంచ్ ఫిరోజ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా గోస్కుల రాజకుమార్ విజయం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో 19వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన గోస్కుల రాజకుమార్ విజయం సాధించారు. వార్డులో ఐదుగురు పోటీ చేయగా గోస్కుల రాజకుమార్కు 273 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి అపరాజ ముత్యం రాజు కు 174 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో 99 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాగా హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపిలు హోరా హోరీగా గెలుపు కోసం విచ్చలవిడిగా డబ్బు, మద్యం, బహుమతులు ఇచ్చి పోరాటం చేసిన సందర్భంలో స్వతంత్ర అభ్యర్థిగా రాజ్ కుమార్ విజయం సాధించడం గొప్ప విషయం. రాజ్ కుమార్ విజయం పట్ల వివిధ పార్టీలకు చెందిన నాయకులు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## రుసగా నాలుగో సారి గెలిచిన బచ్చు మాధవి శివశంకర్

**సూర్య, జమ్మికుంట**



శుక్రవారం వెల్లడైనా జమ్మికుంట మున్సిపల్ ఫలితాలలో 25 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బచ్చు మాధవి శివశంకర్ లు పరసగా నాలుగోసారి గెలుపొంది చరిత్ర సృష్టించారు శివశంకర్ ఒకసారి గెలిచి మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేయగా బచ్చు మాధవి మూడు సార్లు గెలిచి వార్డులో తమకున్న పట్టును నిరూపించుకున్నారు అభిమానంతో తమను నాలుగోసారి గెలిపించిన 25 వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటామని ఈ గెలుపును బాధ్యతగా తీసుకొని వార్డు అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐదేళ్లు కష్టపడి పని చేస్తామని వారు తెలిపారు.

సూర్య
www.suryaa.com



### హుజురాబాద్‌లో

# కాంగ్రెస్ విజయ దుందుభి

## - కాంగ్రెస్ - 16, బి.ఆర్.ఎస్. - 8, బిజెపి - 5, స్వతంత్రులు - 1
## - చైర్మన్ పీఠం కాంగ్రెస్‌దే

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి విజయ దుందుభి మోగించింది. హుజురాబాద్ పట్టణంలో మొత్తం 30 వార్డులు ఉండగా అందులో 16 వార్డులులలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా, బిజెపి 5 స్వతంత్రులు ఒకరు విజయం సాధించారు. కౌన్సిలర్లుగా విజయం సాధించిన వారిలో మ్యాకల స్వరూప(కాంగ్రెస్), సమీన్ గఫార్ (బిఆర్ఎస్), గందె శ్రీనివాస్(బిఆర్ఎస్), ప్రతాప తార (బిఆర్ఎస్), సొల్లు సునీత (కాంగ్రెస్), బండ సింధుజ (బిఆర్ఎస్), బండ నరేష్ (బిఆర్ఎస్),గూడూరు అంజలి (కాంగ్రెస్), ఇల్లందుల సమ్మయ్య (కాంగ్రెస్), కోలుగురి సుమలత (బీజేపీ), జున్నోతూ భాస్కర్(కాంగ్రెస్),వర్ధినేని రవీందర్ రావు(బిఆర్ఎస్), సందమళ్ళ పుణ్య (కాంగ్రెస్), వజ్జెపల్లి వెంకటేశ్వర్లు (కాంగ్రెస్),బానోత్ వెంకట్ (కాంగ్రెస్), బండ వెన్నెల-నవీన్ (కాంగ్రెస్), మహమ్మద్ ఖాలిక్ హుస్సేన్ (కాంగ్రెస్), ప్రతాప మంజుల (బిఆర్ఎస్), గోస్కుల రాజ్ కుమార్ (స్వతంత్ర), దామర అనూష(బీజేపీ), పంజలా మనోజ్ (బీజేపీ), వద్లూరి శ్రీలేఖ (కాంగ్రెస్), కాళిదాస్ లక్ష్మి దుర్గ (బీజేపీ), నాంపల్లి శ్రీనివాస్ (కాంగ్రెస్), కొండ ప్రశాంతి (బీజేపీ), కేసిరెడ్డి లావణ్య (బిఆర్ఎస్), కోయాల్కర్ భారతి (కాంగ్రెస్), తాళ్లపల్లి రమేష్(కాంగ్రెస్), బొరగాల మొగిలి (కాంగ్రెస్), రొంటాల సుహాసిని (కాంగ్రెస్)లు ఎన్నికయ్యారు.



# అనూహ్యంగా వెల్లడైనా మున్సిపల్ ఫలితాలు

## - ఓటర్లపై ప్రభావం చూపని డబ్బు హోదా - పరిణితితో విలక్షణ తీర్పు ఇచ్చిన జమ్మికుంట ప్రజలు

**సూర్య, జమ్మికుంట**




శుక్రవారం వెలువడిన జమ్మికుంట మున్సిపాలిటీ ఫలితాలలో ప్రజలు అనూహ్యమైన తీర్పునిచ్చారు. తమకు నచ్చిన వారిని తప్ప ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తాము లొంగమని నిరూపించారు. అధికారం, హోదా, డబ్బు, పార్టీలు నాయకుల గత రాజకీయ చరిత్ర ఇలా అన్నిటికీ అతీతంగా తమ స్వంత తీర్పును ఇచ్చారు. పది చోట్ల అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు గెలవగా, 12 చోట్ల ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా, నాలుగుచోట్ల బిజెపి గెలిచింది. ఇలా పార్టీలలో తమకు నచ్చిన వారిని గెలిపించి పార్టీల పరంగా పరంగా అందరికీ న్యాయం చేసారు. పట్టణ పరిధిలో రాజకీయ దురంధరులుగా పేరుగాంచిన మూడు ప్రధాన పార్టీల నాయకులను ఓటమి పాలు చేసి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత విలువైనదో మరోసారి తెలియజేశారు. తమకు నచ్చితే ఏ ప్రధాన పార్టీ టికెట్ ఇవ్వకున్నా కూడా తామే గెలిపిం చుకుంటామని ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఒక ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిని గెలిపించి పార్టీలకు గుణపాఠం నేర్పారు. ఈ ఎన్నికల్లో అత్యధిక ఎన్నికల ఖర్చు చేసిన అభ్యర్థులను ఓడించి డబ్బు ఒక్కటే గెలిపించలేదని నిరూపించారు. డబ్బు హోదా అధికారం పార్టీలు కొద్ది వరకే పని చేస్తాయి కానీ అభ్యర్థి గెలవడానికి ప్రజలు తమ సంపూర్ణ అంగీకారం ఇవ్వక తప్పదని ఈ ఎన్నికల్లో జమ్మికుంట ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు.

## రీ కౌంటింగ్ చేయాలని ఆందోళన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీలోని 18వ వార్డు ఎన్నికల ఫలితాలలో పొరపాట్లు జరిగాయని, అధికారులు వెంటనే రికౌంటింగ్ జరగాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జమలాపూర్ రాణి డిమాండ్ చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల కౌంటింగ్ కేంద్రం వద్ద ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కౌంటింగ్ సమయంలో అధికారులు నియమవళిని పాటించలేదని, మొదట పోస్టల్ బ్యాలెట్లు ఆరు అని చెప్పారని, ఇప్పుడేమో ఐదు అంటున్నారని, ముందే తమ ఏజెంట్‌తో సంతకం పెట్టించుకున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని ఆమె అన్నారు. అన్యాయంగా, వివక్షపూరితంగా అధికారులు వ్యవహరించడం వల్ల తాను ఓడిపోయానని, తనకు న్యాయం చేయాలని కన్నీళ్ల పర్యంతమైంది. ఈ విషయంపై తాను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని అన్నారు. కాగా నిబంధనల ప్రకారమే తాము వ్యవహరించామని, దీనిలో ఎలాంటి తప్పు లేదని ఎన్నికల అధికారులు వివరణ ఇచ్చారు.



## చిన్నారుల రక్షణ - ఎదుగుదలే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం

**సూర్య, శంకరపట్నం**



చిన్నారుల రక్షణ, సమగ్ర ఎదుగుదలే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని అంగన్ వాడి సూపర్ వైజర్లు పద్మ, అరుణ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని లింగాపూర్, కేశవపట్నం గ్రామాల్లో 'గ్రామసభ ఫ్రైడే' కార్యక్రమం నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు అంగన్ వాడి సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హుడికి చేరవేయడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్లో ముందస్తు మహాశివరాత్రి వేడుకలు

**సూర్య, కరీంనగర్**




కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో ముందస్తు మహాశివ రాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పరమ శివునికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారాధనతో ఆయురారోగ్యాలు, సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. శివరాత్రి పర్వదినానికి వేదాల్లో ప్రత్యేక స్థానం ఉందని, ఉపవాసం, జాగరణ ద్వారా పుణ్యఫలాలు లభిస్తాయని చెప్పారు. వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా శివతాండవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో అట్టహాసంగా 'మెరాకి' వార్షికోత్సవం

**సూర్య, కరీంనగర్**




కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో 'మెరాకి' పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించిన బోనాల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రకృతి పరిరక్షణ, దేశభక్తి, సంప్రదాయ నృత్యాలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ ఫలితాల్లో హంగు...

**సూర్య, జమ్మికుంట**




జమ్మికుంట మున్సిపాలిటీకి ఈనెల 11న జరిగిన ఎన్నికల ఫలితాలు శుక్రవారం ప్రకటించారు. 30 వార్డులకు మున్సిపల్ చైర్మన్ పీఠం సాధించాలంటే 16 మంది కౌన్సిలర్లు అవసరం కాగా ఫలితాలలో ఏ పార్టీకి మెజార్టీ దక్కలేదు. మొత్తం 30 వార్డులకుగాను 12 వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, 10 వార్డుల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాలుగు వార్డుల్లో బిజెపి కౌన్సిలర్లు, ఒక వార్డులో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి,మరో ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో ఏ పార్టీకి మెజార్టీ దక్కకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి మద్దతుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిగతా వారి మద్దతుతో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడానికి తీవ్ర కసరత్తులు చేస్తున్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

**సూర్య, వీణవంక**

నెలవారి విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు శనివారం వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్-స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. టిజిఎన్పిడిసిఎల్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 11:45 గంటల వరకు వీణవంక, నర్సింగాపూర్, లక్ష్మక్కపల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, శ్రీరాములపేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో కరెంటు ఉండదని, తెలిపారు. విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల దృష్ట్యా వినియోగదారులు, రైతులు ప్రజలు సిబ్బందికి సహకరించి, తమ పనులను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతాం

## - చరిత్రలో ఇదొక గొప్ప విజయం - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - ధర్మపురిలో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ కైవసం

## - మాజీ మంత్రి కొప్పుల కు ఘోర పరాభవం - ఖాతా తెరవని బీఆర్ఎస్, బీజేపీ

## - మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత స్పెషల్ అట్రాక్షన్‌గా మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి**

మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి ఓటర్లు విలక్షణ తీర్పునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను 15 స్థానాలు గాను 15 స్థానాల్లో గెలిపించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కనీసం ఖాతా ఓపెన్ చేయలేదు. ఎన్నికల్లో ధర్మపురిలో అన్ని తానై బీఆర్ఎస్ పార్టీని ముందుకు నడిపిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఘోర పరాభవం ఎదురైంది. మంత్రి అడ్లూరిపై వ్యక్తిగత ఆరోపణలు చేసినప్పటికీ అవి ఏమి పట్టించుకోని ఓటర్లు వినూత్న తీర్పునిచ్చి 15 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించారు. మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి లో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం చరిత్రలో గొప్ప విజయంగా భావించవచ్చని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల



అనంతరం మీడియాతో మంత్రి అడ్లూరి మాటా ్లడుతూ గడచిన రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని మంత్రి అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాత్రి పగలు కష్టపడి అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని ఆరు నెలల లోపు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని మంత్రి అడ్లూరి హితవు పలికారు. ధర్మపురి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగతమైన వ్యక్తిగతమైన ఆరోపణలు చేసినప్పటికీ అవి సత్యదూరమని భావించిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని మంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడిచిన రెండు సంవత్సరాలుగా విద్య, వైద్యం ఆరోగ్యం వంటి అంశాలతో పాటు రైజింగ్ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ముఖ్యమంత్రి ఆలోచన విజయతీరాలకు చేర్చిందని మంత్రి అడ్లూరి అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఫలితాలతో పొంగిపోకుండా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రానున్న మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత

## - జమ్మికుంట లో హంగు ఫలితం - అభ్యర్థులను క్యాంపులకు తరలించడానికి పార్టీల ప్రయత్నం

**సూర్య జమ్మికుంట**

శుక్రవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో ఎలాగైనా చైర్మన్ పీఠం దక్కించుకోవడానికి నిమిషాల వ్యవధిలోనే ప్రణాళికలు రచించిన నాయకులు గెలిచిన కౌన్సిలర్లను తమ క్యాంపులకు తరలించడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు పదిమంది కాంగ్రెస్ అభ్యర్థులు 12 మంది బిఆర్ఎస్ అభ్యర్థులు నలుగురు బిజెపి అభ్యర్థులు గెలవడంతో మిగతా వారి మద్దతు లేకుండా చైర్మన్ పదవి వచ్చే అవకాశం లేదు దీంతో ఒక పార్టీకి చెందిన కౌన్సిలర్ ను మరో పార్టీ వారు క్యాంపుకు తరలించడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు ఇండిపెండెంట్ గా గెలిచిన ఫిరోజ్ ను ఫార్వర్డ్ బ్లాక్ నుండి గెలిచిన బత్తుల లక్ష్మయ్య ను బి ఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు



తమ క్యాంపులకు తరలించడానికి ప్రయత్నిం చాగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది సమాచా రం తెలుసుకున్న డీసీపీ వెంకటరమణ పోలింగ్ కేంద్రాని కి చేరుకొని గొడవ పెరగకుండా చూశారు ఏసీపీ మాధవి సిఐ రామకృష్ణ పరిస్థితి విషమించకుండా చర్యలు తీసుకున్నారు బిఆర్ఎస్ నుండి గెలిచిన మంద రాధను కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలించడానికి ప్రయత్నించగా బిఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది సుమారు గంటసేపు మంద రాధా కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు కారుకు అడ్డుపడి పెనుగులాడుకున్నారు పోలీసులు పరిస్థితిని శాంతింప చేసి ఆమె ఇష్ట ప్రకారం వెళ్లడానికి పూర్తి స్వేచ్ఛ కల్పించడంతో ఆమె బిఆర్ఎస్ నాయకులతో కలిసి కౌంటింగ్ కేంద్రం నుండి కలిసి వెళ్లిపోయారు 4 గురు బిజెపి కౌన్సిలర్లు పోలీసు రక్షణ మధ్య కరీంనగర్ కు తరలి వెళ్లారు ఎన్నికల ఫలితాలు అనంతరం సుమారు రెండు గంటల సేపు కౌంటింగ్ కేంద్రం ముందు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి బయటికి వచ్చిన కౌన్సిలర్లను తమ క్యాంపులకు తరలించడానికి వాహనాలను తీసుకువచ్చి వారిని బలవంతంగా తీసుకువెళ్లడం రాజకీయ యాక్షన్ సినిమాలను తలపించింది.

# సిరిసిల్ల మున్సిపల్ పీఠం ఎవరికి?

## - 'గులాబీ' గూటిలో మొదలైన చైర్మన్ వేట!

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగిసి, బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన మెజారిటీతో జైత్రయాత్రను కొనసాగించడంతో ఇప్పుడు అందరి దృష్టి 'చైర్మన్' పీఠంపై పడింది.గులాబీ కోటలో మెజారిటీ కౌన్సిలర్లు విజయం సాధించడంతో, చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ముగ్గురు కీలక నేతల మధ్య గట్టి పోటీ నెలకొంది.పట్టణ ప్రజలతో పాటు రాజకీయ వర్గాల్లోనూ "కేటీఆర్ ఆశీస్సులు ఎవరికి?" అనే చర్చ జోరుగా సాగుతోంది.

**-ముగ్గురు రేసులో.. ముగియని ఉత్కంఠ**

ఈసారి చైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో, అనుభవం ఉన్న నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రధానంగా ముగ్గురు అభ్యర్థుల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.

**-జిందం కళా చక్రపాణి, మాజీ మున్సిపల్ చైర్మన్.**

గత ఐదేళ్లుగా మున్సిపల్ చైర్ పర్సన్‌గా పనిచేసిన అనుభవం ఈమెకు ప్రధాన బలం. కేటీఆర్ అండదండలతో పట్టణ అభివృద్ధిలో చురుగ్గా పాల్గొన్న ఆమె, మరోసారి తనకే అవకాశం దక్కుతుందని ధీమాతో ఉన్నారు.

**-గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్,17 వార్డ్ కౌన్సిలర్.**

రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చిన నీరజ, 17వ వార్డు నుండి కౌన్సిలర్‌గా గెలుపొందారు. సిరిసిల్ల మున్సిపాలిటీ మొట్టమొదటి చైర్ పర్సన్ గుండ్లపల్లి సరోజన కోడలిగా, కుటుంబానికి ఉన్న రాజకీయ పరపతి తమకు కలిసి వస్తుందని వీరు భావిస్తున్నారు.

**-మంచే రేణుక శ్రీనివాస్**

గత పాలకవర్గంలో వైస్ చైర్మన్‌గా పనిచేసిన మంచే శ్రీనివాస్, ఈసారి తన సతీమణి రేణుకను 30వ వార్డు నుండి బరిలోకి దింపి విజయం సాధించారు. పార్టీ విధేయులుగా తమకు ఈసారి అవకాశం ఇవ్వాలని వీరు అధిష్టానాన్ని కోరుతున్నారు. సిరిసిల్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.



# పెద్దపల్లి మున్సిపల్ కౌంటింగ్‌కు దంపతుల భద్రతా కవచం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజాస్వామ్య పండుగగా భావించే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లిలో ప్రత్యేకంగా నిలిచిన అంశం ఏమిటంటే భార్యాభర్తలైన ఇద్దరు పోలీస్ అధికారులు ఒకేసారి కౌంటింగ్ కేంద్రంలో భద్రతా విధులు నిర్వహించడం. పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ స్థానిక మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించగా పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లోఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బుద్దె మల్లేష్,పెద్దపల్లి మహిళా పోలిస్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఇద్దరికీ ఒకే కేంద్రంలో భద్రతా బాధ్యతలు అప్పగించడంతో ఈ దంపతులు కర్తవ్యనిబద్ధతకు నిదర్శనంగా నిలిచారు.కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థులు, వారి ఏజెంట్లు, అధికారులు, సిబ్బంది రాకపోకల మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చట్టం-సంవిధానం అమలులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా మల్లేష్, సరిత సమన్వయంతో విధులు నిర్వహించారు.వృత్తి పరంగా బాధ్యతలు ఎంత కీలకమైనవో, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి ప్రజాస్వామ్య ప్రక్రియ సాఫీగా సాగేందుకు అంకితభావంతో పనిచేస్తున్న ఈ దంపతులు స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నారు. "కుటుంబ బంధం ఒక వైపు... కర్తవ్యమే ప్రధానం" అన్న భావనతో పనిచేస్తున్న వీరి సేవలు పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకొస్తున్నాయి.

# మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో రికార్డులు

**సూర్య, హుజురాబాద్**





హుజురాబాద్ మున్సిపాలిటీ కి శుక్రవారం ప్రకటించిన ఫలితాలలో పలు రికార్డులు అభ్యర్థులు సృష్టించారు. ఒకే వార్డు నుండి నాలుగు సార్లు విజయం సాధించిన మహిళా అభ్యర్థిగా 26వ వార్డు కేశిరెడ్డి లావణ్య రికార్డు సృష్టించింది. 18వ వార్డు లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రతాప మంజుల కేవలం ఒక ఓటుతో విజయం సాధించింది. 15వ వార్డులో మూడుసార్లు విజయం సాధించి నాలుగోసారి కోసం పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి బర్మావత్ యాదగిరి నాయక్ పై అతని బావమరిది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు వెంకట్ విజయం సాధించాడు. మూడు సార్లు విజయం సాధించి నాలుగోసారి కూడా విజయం సాధించాలని పోటీ చేసిన ముక్క రమేష్, మారేపల్లి సుశీల, తాళ్లపల్లి రజిత శ్రీనివాస్ గౌడ్, వెన్నంపల్లి లావణ్య కిషన్, అపరాజ ముత్యం రాజులు అపజయం పాల య్యారు. తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన వారిలో కాళిదాసు లక్ష్మీ దుర్గ, రొంటాల సుహాసిని, బండ సింధుజ, బండ రమేష్, దామెర అనూష, వడ్లూరు శ్రీలేఖ, వర్ధినేని రవీందర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, వజ్జేపల్లి వెంకటేశ్వర్లు, బానోత్ వెంకట్, కొలుగూరి సుమలత, తాళ్లపల్లి రమేష్, మేకల స్వరూప, సమ్రీన్, గందె శ్రీనివాస్, ప్రతాప తార, సొల్లు సునీత, గూడూరి అంజలి, బండ వెన్నెల, ఇల్లందుల సమ్మయ్య లు ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ తాళం చేయి మరచిన అధికారులు

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించే ప్రభుత్వ జూనియర్ కళాశాల స్ట్రాంగ్ రూమ్ తాళం చేయి అధికారులు మరిచిపోవడంతో ఓట్ల లెక్కింపు కోసం శుక్రవారం దానిని పగులగొట్టారు. శుక్రవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్ నుండి బ్యాలెట్ బాక్స్ లు తీసి కౌంటింగ్ చేయడానికి అధికారులు సిద్ధపడగా, స్ట్రాంగ్ రూమ్ తాళం చేయి నీ సంబంధిత అధికారి మరిచిపోయి విధులకు రావడంతో ఎన్నికల కౌంటింగ్ ఆలస్యం అవుతున్నందున అధికారులు స్ట్రాంగ్ రూమ్ తాళాన్ని గడ్డపారతో పగలగొట్టారు. కాగా స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న 60 బ్యాలెట్ బాక్సులను ఒక్కొక్క కౌంటింగ్ కేంద్రానికి తీసుకొని వెళ్లాల్సిన అధికారులు 30వ బూతు బ్యాలెట్ బాక్స్‌ను 30 వ వార్డు బాక్స్ గా భావించి కౌంటింగ్ తీసుకెళ్లారు తర్వాత పొరపాటు గ్రహించి తిరిగి సరైన వార్డుకు తీసుకొనివెళ్ళారు. ఎంతో జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అధికారులు ఇలా చేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం

## - 12 వార్డుల్లో విజయ ఢంకా - అభివృద్ధిని ఆదరించిన ఓటర్లు

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 15 వార్డులకు గాను 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొంది ప్రభంజనం సృష్టించింది, 1, వ వార్డు లోఈర్ల స్వరూప(కాంగ్రెస్), 2 వ వార్డులో గాజుల రాజమల్లు ( కాంగ్రెస్), 3 వ వార్డు లో కందునూరి సమత (బీజేపీ), 4 వ వార్డులో బిరుదు కృష్ణ (కాంగ్రెస్), 5 వ వార్డులో గరిగే శోభారాణి (కాంగ్రెస్), 6 వ వార్డు లో బాకం సాయి కిరణ్ (కాంగ్రెస్), 7 వ వార్డు లో ఉట్ల వర ప్రదీప్ (కాంగ్రెస్), 8 వ వార్డు లో చింతల రాజు (కాంగ్రెస్), 9 వ వార్డు లో టి.కే.ప్రభాకర్ (కాంగ్రెస్), 10 వ వార్డు లో అంతటి పుష్పలత (కాంగ్రెస్), 11వ వార్డులో కల్వల శంకరమ్మ (బిఆర్ఎస్), 12 వ వార్డు లో అమీరిశెట్టి శ్రావణి (ఏఐఎఫ్బిపి), 13 వ వార్డు లో సిద్ధ తిరుపతి ( కాంగ్రెస్), 14 వ వార్డు లో వేగోళం పద్మ (కాంగ్రెస్),15 వ వార్డులో గాదాసు మంజుల (కాంగ్రెస్) లు గెలుపొందారు. 9 వ



వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి టీ.కే. ప్రభాకర్ 3 ఓట్లు ఆధిక్యం రావడంతో రీ కౌంటింగ్ చేయడంతో చివరికి ప్రభాకర్ కు అదృష్టం వరించింది. కొన్ని వార్డుల్లో గట్టి పోటీ ఉన్నప్పటికీ, చివరికి ప్రజల తీర్పు కాంగ్రెస్ అనుకూలంగా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్' చేయడంతో బీఆర్ఎస్, బీజేపీలకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. గత కొంత కాలంగా పట్టణంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు. ఎమ్మెల్యే విజయ రమణారావు అభివృద్ధి అంశానికే ప్రాధాన్యం ఇచ్చినట్లు ఈ ఫలితాలతో తేట తెల్లం అయ్యింది. ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. పట్టణంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ "ఇది ప్రజల విజయం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాం" అని ప్రకటించారు. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల్లో తీవ్ర నిరాశ నెలకొంది.

# జమ్మికుంట మున్సిపల్ ఫలితాలు..

## - ఏ పార్టీకి దక్కని మెజార్టీ

**సూర్య జమ్మికుంట**

శుక్రవారం వెల్లడైనా జమ్మికుంట మున్సిపల్ ఫలితాలలో ఏ పార్టీకి మెజార్టీ దక్కలేదు మొత్తం 30 వార్డులకు గాను 12 టీఆర్ఎస్ 10 కాంగ్రెస్ 4 బిజెపి పార్టీలు గెలుచుకున్నాయి ముగ్గురు ఇండిపెండెంట్ లో ఒక్కరు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి గెలుపొందారు ఒకటో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి సమీప కాంగ్రెస్ అభ్యర్థి సంగీతపై 265 మెజార్టీతో గెలుపొందారు రెండో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి పోలేని శిల్ప కాంగ్రెస్ అభ్యర్థి పాతకాల శ్వేత పై 249 మెజార్టీతో గెలుపొందారు మూడో వార్డులో బిజెపి అభ్యర్థి రాజకుమారి కాంగ్రెస్ అభ్యర్థి గీతపై 59 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు నాలుగో వార్డ్ లో బి ఆర్ ఎస్ అభ్యర్థి పోలేని అజయ్ రావు కాంగ్రెస్ అభ్యర్థి కోనారెడ్డి పై మూడు ఓట్లతో గెలుపొందాడు ఐదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి సునీత బి ఆర్ ఎస్ అభ్యర్థి జ్యోతి పై 134 ఓట్లతో గెలుపొందారు ఆరో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీపతి స్వర్ణలత బిఆర్ఎస్ అభ్యర్థి విజయలక్ష్మిపై 159 ఓట్లతో ఏడో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ఫిరోజ్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కౌశిక్ పై 106 ఓట్లతో ఎనిమిదో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కొలుగూరి సురేష్ బిజెపి అభ్యర్థి దుర్గం సోని పై 25 ఓట్లతో గెలుపొందారు 9వ వార్డులో పొనగంటి రాము




బిజెపి అభ్యర్థి రవి పై 204 ఓట్లతో గెలుపొందారు పదవ వార్డులో బిజెపి అభ్యర్థి దూరపాటి చందన కాంగ్రెస్ అభ్యర్థి శీలం సంధ్య పై 143 ఓట్లతో గెలుపొందారు 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పొనగంటి విష్ణువర్ధన్ బిఆర్ఎస్ అభ్యర్థి సంపత్ పై 71 ఓట్లతో గెలుపొందాడు 12వ వార్డులో బిఅర్ఎస్ అభ్యర్థి చుంచు రమాదేవి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి నేదురు అనూష పై 59 ఓట్లతో 13 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎగిత సుజాత బిజెపి అభ్యర్థి కొమ్ము సుజాత పై 159 ఓట్లతో 14 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మైస శిరీష కాంగ్రెస్ అభ్యర్థి కళ్యాణి పై 14 ఓట్లతో 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పాతకాల మౌనిక బిజెపి అభ్యర్థి ఆకునూరి సుధారాణిపై 209 ఓట్లతో 16 వార్డులో బి.ఆర్.ఎస్ అభ్యర్థి సురంజన్ బిజెపి అభ్యర్థి ప్రశాంత్ పై 91 ఓట్లతో 17 వ వార్డులో ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి బత్తుల లక్ష్మయ్య బిఆర్ఎస్ అభ్యర్థి పోడేటి రామస్వామి 8 ఓట్లతో 18 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కుతాడి తిరుపతి బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ పై 104 ఓట్లతో 19 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ముంతాజ్ అహ్మద్ కాంగ్రెస్ అభ్యర్థి దేశిని కోటిపై 105 ఓట్లతో 20 వార్డులో బిజెపి అభ్యర్థి గుర్రం కావ్య కాంగ్రెస్ అభ్యర్థి ఉషా పై 209 ఓట్లతో 21 వార్డులో చింతల శ్రీనివాస్ బీజేపీ అభ్యర్థి కుమార్ పై 55 ఓట్లతో 22వ వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి మంద రాధా కాంగ్రెస్ అభ్యర్థి పొనగంటి శారద పై 52 ఓట్ల తో 23వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ములుగు దిలీప్ బి ఆర్ ఎస్ అభ్యర్థి రాధిక పై 101 ఓట్లతో 24 వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ములుగు ప్రణీత ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి రాగ రవళి పై 22 ఓట్లతో 25 వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి బచ్చు మాధవి కాంగ్రెస్ అభ్యర్థి వాసవి పై 104 ఓట్లతో 26వ వార్డులో దిడ్డి కోమల బిజెపి అభ్యర్థి విజయ పై 262 ఓట్లతో 27వ వార్డులో బిజెపి అభ్యర్థి శీలం శ్రీనివాస్ బిఆర్ఎస్ అభ్యర్థి గాజుల భాస్కర్ పై 68 ఓట్లతో 28వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఒగ్గు రమేష్ బిఆర్ఎస్ అభ్యర్థి తిరుపతి పై 83 ఓట్లతో 29 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల రాజు బిఆర్ఎస్ అభ్యర్థి అశోక్ పై 68 ఓట్లతో 30 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చందరాజు బిఆర్ఎస్ అభ్యర్థి రవీందర్ పై 53 ఓట్లతో గెలుపొందారు.

# 316 ఓట్ల భారీ మెజార్టీతో మరెల్లి సుశీల రాజిరెడ్డి ఘన విజయం.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరెల్లి సుశీల రాజిరెడ్డి 316 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ విజయంతో డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలపరిచారు.దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగిన సుశీల రాజిరెడ్డి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు.విజయానంతరం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆమెను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలతో సంబరాలు జరుపుకున్నారు.ఓటర్లకు కృతజ్ఞతలు తన విజయానికి కారణమైన 19వ డివిజన్ ఓటర్లందరికీ సుశీల రాజిరెడ్డి గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నా వెన్నంటి నిలిచి నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను అని ఆమె పేర్కొన్నారు. 8వ కాలనీ విజేతలకు శుభాకాంక్షలు అలాగే 8వ కాలనీలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన ప్రతి అభ్యర్థికి ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ అభివృద్ధే తమ లక్ష్యమని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.



# ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస,పోస్టర్ మేకింగ్,క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ సరోజినీ నాయుడు స్వాతంత్రం రావడానికి పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు.జాతివేరని,దేశం వేరని నువ్వు వేరని విడిగా ఉండకు,నీకు జరిగితే దేశానికి జరిగినట్టే,దేశం అనుభవించే బానిసత్వం నీవు అనుభవించవలసినదే అంటూ దేశమంతా తిరిగి,దేశభక్తి నూరిపోసిన గొప్ప మహిళా అని అన్నారు.ఆమె మంచి రచనలు కూడా చేసిందని,కవిగా సాహిత్య కృషికి గాంధీజీ నైటింగేల్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు పొందినదని,ఆంగ్లంపై మక్కువ ఎక్కువగా ఉండడం వల్ల భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా తన ఆంగ్ల భాష ద్వారా వ్యాపింపజేసిందన్నారు.ఆమె జన్మదిన పురస్కరించుకుని దేశమంతా ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులైన మండలోజు రవీందర్,సామల్ల గంగాధర్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్,సత్యనారాయణ, గంగాజమున,అలీ రాజా,తిరుమల,వనిత,పద్మజ, నాగరాజు,శ్రీకాంత్,యాస్మిన్,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపల్ లో కాంగ్రెస్ విజయకేతనం

## - చాలెంజ్ చేసి విజయం సాధించిన మంత్రి అడ్లూరి

## - 15 స్థానాలకు 15 కాంగ్రెస్ కైవసం

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేసింది. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కే ఎన్ఆర్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు జరుపగా ధర్మపురి మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్ అభ్యర్థులకు 15 మంది కాంగ్రెస్ అభ్యర్థులే విజేతలుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గ కేంద్రమైన ధర్మపురి మున్సిపాలిటీలో 15 కౌన్సిలర్ స్థానాలకు 15 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రచార సభలలో ఛాలెంజ్ చేసి తన మాటను నిలబెట్టుకున్నారు.1వ వార్డ్ అయ్యోరి వేణుగోపాల్(కాంగ్రెస్), 2వ వార్డు సంగనభట్ల సంతోషి ( కాంగ్రెస్), 3వ వార్డు ఇందారపు రామయ్య ( కాంగ్రెస్), 4వ వార్డ్ కొమురెల్లి పవన్(కాంగ్రెస్), 5వ వార్డు వేముల నాగలక్ష్మి (కాంగ్రెస్), 6వ వార్డు ముదుసుల ప్రశాంత్ (కాంగ్రెస్), 7వ వార్డ్ వంకుదోత్ విజయ్ బాబు(కాంగ్రెస్), 8వ వార్డు జంజిరికాని సువర్ణ ( కాంగ్రెస్ ),9వ వార్డు వీరవేణి నాగలక్ష్మి ( కాంగ్రెస్ ), 10వ వార్డ్ సంగి ఆనంద్(కాంగ్రెస్), 11వ వార్డు జక్కు పద్మ (కాంగ్రెస్), 12వ వార్డు చుక్క సంధ్య (కాంగ్రెస్), 13వ వార్డ్ -- చిపిరిశెట్టి రాజేష్ (కాంగ్రెస్), 14వ వార్డు వేముల రమాదేవి ( కాంగ్రెస్), 15వ వార్డు ఒజ్జెల లక్ష్మణ్ (కాంగ్రెస్) విజయం సాధించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు తమ గెలుపుకు సహకరించిన ధర్మపురి ప్రజలకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహణ

**సూర్య - ఎలిగేడు**

నర్సాపూర్ గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 9 నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల భాగంగా




తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నర్సాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టబడింది. గ్రామస్థులు, బ్యాంకు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సదస్సులో బ్యాంకు అధికారులు ఖాతాదారులకు సైబర్ క్రైమ్ మోసాల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా వివరించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు వ్యక్తిగత బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సందేహాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే బ్యాంకును సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా సి.కె.వై.సి ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఖాతాదారు తమ బ్యాంక్ ఖాతాకు కేవైసీ అప్డేట్ తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలియజేశారు. ఆధార్, పాన్, మొబైల్ నంబర్ వంటి వివరాలను సక్రమంగా నవీకరించుకోవడం ద్వారా ఖాతా లావాదేవీలలో ఎలాంటి అంతరాయాలు రాకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నర్సాపూర్ శాఖ మేనేజర్ శ్రీవాణి, సి.ఎఫ్.ఎల్ జ్యోతి, నర్సాపూర్ గ్రామ వి.ఓ.ఏ సునీత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం.

## - పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య ఓదెల**





ఓదెల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని కళ్యాణాన్ని తిలకించారు. మహాశివరాత్రి రోజు స్వామివారికి నిర్వహించే అభిషేకాలు పూజలు నిర్వహిస్తారు. రాత్రి లింగోద్భవ కాలంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరగనుండడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది, దీంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కుటుంబ సమేతంగా స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించి ,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా మల్లికార్జున స్వామివారి దర్శించుకున్న ఆయన మల్లికార్జునస్వామి వారి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే విజయరమణా రావుకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్ లు కొండా శ్రీనివాస్, కట్కూరి సమ్మిరెడ్డి, తీర్థాల రాజారాం , రవీందర్, సామల యమునా తదితరులు, మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు , భక్తులు, ఈవో సదయ్య, ఆలయ ఉద్యోగులు కుమారస్వామి పాల్గొన్నారు.



## సిరిసిల్ల హైట్రిక్...బిఆర్ఎస్ పరిపాలనకు రెఫరండం

**సూర్య సిరిసిల్ల టౌన్**

అధికార పార్టీకి చెంప చెల్లుమనే విధంగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పునిచ్చారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసినప్పటికీ ప్రజలంతా కేటీఆర్ వైపేనని దీనికి ఈ ఎన్నికలే నిదర్శనమని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు.తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారం లో ఉన్నప్పుడు ప్రజలు రెండుసార్లు మున్సిపల్ చైర్మన్ అవకాశమిచ్చారని,అధికారంలో లేకున్నా ఈసారి మళ్లీ కేటీఆర్ నాయకత్వమే కావాలని మున్సిపల్ నీ బిఆర్ఎస్ కి అప్పగించారని హైట్రిక్ విజయం సాధించామని అన్నారు.అధికార పార్టీ టిఆర్ఎస్ నాయకులను పోలీసుల ఎన్ని బెదిరింపులకు పాల్పడినప్పటికీ మొక్కవోని ధైర్యంతో టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ముందుకు నడిచి ప్రజా తీర్పులో విజయం సాధించారని అన్నారు. పదేళ్లపాటు కేటీఆర్ సిరిసిల్లకు చేసిన అభివృద్ధిని చూసి తిరిగి మళ్లీ పట్టం కట్టారని సిరిసిల్ల ఓటర్లకు తోట ఆగయ్య కృతజ్ఞతలు తెలిపారు.సిరిసిల్ల పద్మశాలి నేత కార్మికులను,ఆసాములను, యజమానులను అధికార పార్టీ నాయకులు అడుగడుగున బెదిరింపులకు పాల్పడ్డారని అయినా ప్రజలంతా తమ వైపే ఉన్నందుకు వారందరికీ శిరసు వచ్చి నమస్కారం తెలియజేస్తున్నట్లు తెలిపారు.అనంతరం తెలంగాణ భవనంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి.టపాసులు పేలుస్తూ డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు,రాష్ట్ర నాయకులు చీటీ నరసింహా రావు,గూడూరు ప్రవీణ్,బోల్లి రామ్మోహన్ చైర్మన్ చిక్కల రామారావు,నూతన కౌన్సిలర్ అభ్యర్థులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగ్గురు నేతలను ఓడించిన ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి

### - జాయింట్ కిల్లర్ గా అవతరించిన లక్ష్మయ్య

**సూర్య జమ్మికుంట**



శుక్రవారం వెల్లడైనా మున్సిపల్ ఫలితాలలో 17వ వార్డులో అనూహ్య ఫలితం వెలువడింది ఎస్సీ జనరల్ కు కేటాయించిన ఈ వార్డ్ లో గెలిచి మున్సిపల్ చైర్మన్ పీఠంపై కూర్చుందామని మూడు ప్రధాన పార్టీ అభ్యర్థులు వ్యూహం పన్నారు కాంగ్రెస్ నుండి పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ బి ఆర్ ఎస్ నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి బిజెపి నుండి మాజీ జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ భర్త గణపతి బరిలో దిగారు స్థానికుడైన బత్తుల లక్ష్మయ్యకు ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ టికెట్ ద్వారా పోటీ చేశాడు హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు అన్ని రకాల అస్త్ర శస్త్రాలు సంధించుకున్నారు తీవ్రంగా ఎన్నికల ప్రచారం చేశారు గతంలో ఈ వార్డులోనే ఓటమి పొందిన లక్ష్మయ్య మాత్రం తనదైన శైలిలో వినమ్రంగ ప్రచారం చేసుకున్నాడు అనూహ్యంగా స్థానిక ఓటర్లు లక్ష్మయ్య ను 8 ఓట్ల తో గెలిపించి విలక్షణ తీర్పును అందించారు లక్ష్మయ్య ముగ్గురు ప్రముఖ నేతలను ఓడించిన జాయింట్ కిల్లర్ గా అవతరించి సంచలనం సృష్టించాడు

## చందుర్తిలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక దక్షిత ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి యోజన పథకం లో భాగంగా మండలంలోని అర్హులైన 12 మంది మహిళా లబ్ధిదారులకు 12 ఉచిత గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీ నిర్వాహకులు మార్త సత్తయ్య శుక్రవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి యోజన పథకంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఆన్లైన్లో ఇదివరకు సిలిండర్లు లేని వారికి ఎవరైనా నమోదు చేసుకున్నట్లయితే వారికి ఈ పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ఇట్టి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై మార్త గంగ మల్లేశం, తిప్పని సతీష్ మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పట్టి... జట్టు కట్టి.

### - జగిత్యాలలో విజయం సాధించిన గోత్రాల కమ్యూనిటీ అభ్యర్థి హరీష్

**సూర్య జగిత్యాల :**

జగిత్యాల మున్సిపాలిటీలోని ఎనిమిదవ వార్డు లో ఉన్న గోత్రాల కమ్యూనిటీ ఓటర్లు తీసుకున్న సంచలన నిర్ణయంతో ఈ వార్డులో పోటీ చేసిన జనరల్ కమ్యూనిటీ అభ్యర్థులు అందరూ కంగుతిన్నారు. 8వ వార్డు జనరల్ వార్డుగా ఎన్నికలు జరిగాయి. ఈ వార్డులో మొత్తం 1800 పైచిలుకు ఓటర్లు ఉండగా, మొత్తం ఓట్లలో గోత్రాల కమ్యూనిటీ కి చెందిన 650 ఓట్లు ఉన్నాయి. ప్రతిసారి వారు చీలికలై ఇతర అభ్యర్థులకు మద్దతు ఇస్తూ వస్తున్నారు. ఈసారి మాత్రం తమ వర్గానికి చెందిన అభ్యర్థిని నిలిపి గెలిపించుకునేందుకు పట్టుదలతో జట్టు కట్టి వారు ముందుకు రాగా, విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు ఆ వర్గం అభ్యర్థి తోట హరీష్కి బీఫామ్ ఇచ్చి మద్దతు తెలిపారు. జరిగిన ఎన్నికలలో 8వ వార్డులో 1295 ఓట్లు పోలయ్యాయి. ఎప్పటినుండో రాజకీయాల్లో ఉన్న ఇతర అభ్యర్థులకు షాక్ ఇచ్చేలా 475 ఓట్లను సాధించి సదరు అభ్యర్థి విజయం సాధించడంతో ఇతర అభ్యర్థులందరూ కంగుతిని తమ ఓటమిని జీర్ణించుకోలేక పోయారు. మొట్టమొదటిసారి తమ కమ్యూనిటీ నుండి ఒకరు రాజకీయాల్లో విజయం సాధించడంతో వారు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు.

## ముత్తారం కేజీబీవీలో విద్యార్థినుల వీడ్కోలు వేడుక

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రత్యేకాధికారిణి జి. స్వప్న గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారిణి స్వప్న మాట్లాడుతూ.. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు భవిష్యత్తుపై దిశానిర్దేశం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు విద్యార్థినులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

## 17వ తేదీ నుంచి జిల్లాలో వార్డ్ మెంబర్ లకు శిక్షణ తరగతులు

### - 2420 వార్డ్ మెంబర్ లకు....

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలో వివిధ గ్రామ పంచాయితీలకు చెందిన 2420 వార్డు మెంబర్లకు ఈ నెల 19వ తేదీ నుంచి 13.03.2026 వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిపిఓ వీరబుచ్చయ్య నిర్ణయించారు. 263 గ్రామ పంచాయితీలలో 2420 వార్డు మెంబర్లు కి శిక్షణ ఇవ్వనున్నారు. కమాన్ పూర్(92), పెద్దపల్లి(294), సుల్తానాబాద్(246), ఓదెల(198), పాలకుర్తి(155), శ్రీరాంపూర్(226), ధర్మారం(265), మంథని(282), అంతర్గం(132), ఎలిగేడు(114), జూలపల్లి(130), రామగిరి(148), ముత్తారం(138) మంది వార్డు మెంబర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మొదటి బ్యాచ్ కి, 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రెండో బ్యాచ్ కి, 04.03.2026 వ తేదీ నుంచి 08.03.2026 వ తేదీ వరకు మూడో బ్యాచ్ కి, 09.03.2026 వ తేదీ నుంచి 13.03.2026 వ తేదీ వరకు నాలుగోవ బ్యాచ్ కి శిక్షణ ఇవ్వనున్నారు.





## 19వ తేదీ నుంచి 134 మంది సర్పంచ్ లకు...శిక్షణ తరగతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలో వివిధ మండలాలకు చెందిన 134 మంది సర్పంచ్ లకు ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిపిఓ వీరబుచ్చయ్య నిర్ణయించారు. ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రెండో విడత శిక్షణ తరగతులు పెద్దపల్లి లోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల(పెద్ద కల్వల) లో నిర్వహిస్తున్నారు. ధర్మారం(29), మంథని(35), అంతర్గం(15), ఎలిగేడు(12), జూలపల్లి(13), రామగిరి(15), ముత్తారం(15) సర్పంచ్ లకు శిక్షణ ఇస్తారు. ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు శిక్షణ ఇస్తారు. ఆశ్రమ నివాస (రెసిడెన్షియల్ మోడ్) పద్ధతిలో జరిగే ఈ కార్యక్రమంకు సర్పంచ్ లు వెంట సామాగ్రి, దుస్తులు తీసుకొని రావాల్సిందిగా కోరారు.

## కరాటే పోటీలలో నోబెల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ....

### - బొబ్బిలి శ్రీ ధర్మతేజ్ కు గోల్డ్ మెడల్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఈ నెల 8వ హైదరాబాదులోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఐదవ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో పెద్దపెల్లి జిల్లా పెద్దకలువలోని నోబెల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించారు. వీరిలో బొబ్బిలి శ్రీ ధర్మతేజ్ బంగారు పతకం సాధించగా, వెంకటేష్, రాహుల్ శ్రీహాన్ జస్వంత్, మహేష్, హర్షణ్ వెంకట్ రమణ లు వెండి పథకాలు సాధించారు. వీరిని నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ మోహన్ రాజా, కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్ అభినందించారు.

# మహా" జాతరకు సర్వం సన్నద్ధం

**- 1200 మంది పోలీస్ బందోబస్తు -ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ఏర్పాట్లు**

**-పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు -జాతరలో మహిళ రక్షణార్థం షీ టీమ్ బృందాలతో పహారా**

**-భీమేశ్వర ఆలయంలో 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర -ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ**

**సూర్య వేములవాడ**

ప్రసిద్ధ దక్షిణ కాశీ క్షేత్రం వేములవాడలో ఈ నెల 14, 15,16 తేదీల్లో మహాశివరాత్రి జాతర వేడుకలు వైభవోపేతంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, జాతర నిర్వహణలో పాల్గొంటున్న సంబంధిత శాఖల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జాతర గ్రౌండ్ పరిసరాలు, శివార్చన స్టేజ్, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టాయిలెట్లు, చలువ పందిళ్లు, జల ప్రసాదం పంపిణీ కేంద్రాలు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయాలు, భీమేశ్వర దేవాలయం పరిసరాలు, భక్తులకు మార్గదర్శనం చేసే సూచిక బోర్డులు, షవర్స్, అదనంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీసి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగుదల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. షిఫ్టుల వారీగా సిబ్బంది ఉండాలని అన్నారు. త్రాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు.



**జాతరకు పటిష్ట బందోబస్తు..**

జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి వేములవాడ పట్టణ పరిధిలోని మహారాజా ఫంక్షన్ హాల్ లో విధుల నిర్వహణపై ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. దేవస్థానం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిరంతరం నిఘా పోలీస్ నిఘా ఉంచాలని,ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఓపికతో సలహాలు , సూచనలు ఇస్తూ జాతరకు వచ్చే భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతర విజయవంతం చేయాలన్నారు.భక్తజన సందోహం ఉన్నచోట దొంగతనాలు,చైన్ స్నాచింగ్ ఇతరనేరాలు జరుగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలు నిరంతరం నిఘా ఉంచాలన్నారు.జాతరలో మహిళా రక్షణార్థం షీ టీం బృందాలు కూడా సివిల్ డ్రెస్ లలో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడితే అధికారులకు తెలియజేయాలన్నారు.

**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు..**

భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున జాతరకు భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని, ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు.జాతరకు వచ్చేవాహనాల ద్వారా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పట్టణంలో రూట్ మ్యాప్ లు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.





## గంజాయి కేసులో నిందితునికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య, సెంటినరీ కాలనీ 05 :**

గంజాయి సరఫరా చేసిన కేసులో నిందితుడు మాలోత్ మణికాంత్ కి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ను పెద్దపల్లి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె.సునీత విధించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెం:118/2020, ఎస్.సి.నెంబర్: 25/2020 కేసులో ఎన్డీపీఎస్ చట్టం కింద సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బి)(అఅ)(బి) కింద నమోదు చేసిన కేసులో సెంటినరీ కాలనీ లోని ఎస్టి2-1565 క్వార్టర్ లో నివాసం ఉంటున్న చెందిన మాలోత్ మణికాంత్ కి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 03-10-2020 తేదీన ఉదయం 09:15 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు పన్నూర్ గ్రామ పరిసర ప్రాంతంలోని జేఎన్టీయూఐ కళాశాల వద్ద ఉదయం 09:30 గంటలకు తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న బ్యాగ్ను తనిఖీ చేయగా అందులో డ్రై గంజాయి లభించిందని, విచారణలో మాలోత్ మణికాంత్ గా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిందితుడు మాలోత్ మణికాంత్ గత ఒక సంవత్సరం కాలంగా తెలియని వ్యక్తుల నుంచి తెలియని ప్రదేశాల్లో డ్రై గంజాయి కొనుగోలు చేసి, అవసరమైన వారికి విక్రయిస్తున్నట్లు తెలిపారు. అలాగే 1500 గ్రాముల డ్రై గంజాయిని ఆదిలాబాద్ ప్రాంతం నుంచి



కొనుగోలు చేసి విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఎన్డీపీఎస్ చట్టం సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బి)(అఅ)(బి) ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి వాదనలు వినిపించగా, లైజన్ అధికారిగా పి. కోటేశ్వరరావు ,హెడ్ కానిస్టేబుల్-2465, సీడీవోగా ఎస్.కే. షహాబాజ్ పీసీ-4340 లు మంథని సర్కిల్ సెషన్స్ కోర్టులో సాక్ష్యాధారాలు సమర్పించారని తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసిన పోలీస్ మరియు ప్రాసిక్యూషన్ సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## సమాజం"లో "ఉన్నత స్థాయి"కి ఎదగాలి.

**- మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్.**

**- "మోడల్" పాఠశాలలో ఘనంగా "వీడ్కోలు"..**

**సూర్య రామడుగు**




రామడుగు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల కళాశాలలో శుక్రవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు అంతా సమయాన్ని సద్వినియోగం చేసుకునే విద్యార్థుల చేతిలో ఉందనితమ భవిష్యత్తును బంగారుపాటగా మార్చుకోవాలన్న సమాజంలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్న సూచించారు. ఒక నిర్దిష్టమైన ఉన్నత ఆశయాలతో క్రమశిక్షణ గల పౌరునిగా ఎదిగి మీ భవిష్యత్తుకు మీ తల్లిదండ్రులకు ఈ సమాజానికి భవిభారత నిర్మాణానికి తోడ్పడాలని అప్పుడే జీవితానికి ఒక ఆశయసిద్ధి ఫలించినట్టుగా మనం భావించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కోల రమేష్ ఇంటర్ మొదటి సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉంటూ తన తల్లిదండ్రులను గుర్తుగా ముగ్గురు విద్యార్తులు ఒక్కొక్కరికి 816/
పి హాసిని 461/440 రాష్ట్ర టాపర్ బి శ్రీజ 494/500
ఎన్ జ్యోతి 398/400 బైపిసిఇలాగే ప్రతి సంవత్సరం ఈ బహుమతిని ఇవ్వటానికి సన్నద్ధంగా ఉన్నట్లు అన్ని గ్రూపుల విద్యార్థులను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చారు. అనంతరం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు ఆటపాటలతో స్టెప్పులు వేసి పలువురిని ఆకర్షించి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కల్చరల్ కమిటీ విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు

**- అదే బాటలో బిఆర్ఎస్ అభ్యర్థి**

**- 16కు చేరిన కాంగ్రెస్ బలం**

**- అధికార పార్టీనే వరించనున్న చైర్మన్ పీఠం..**

**సూర్య ,వేములవాడ**



వేములవాడ మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కీలక పరిణామం చోటుచేసుకుంది. 7వ వార్డుతో పాటు 19వ వార్డులో స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ఎలా శ్రీనివాస్, కుమ్మరి శిరీషలు అధికార కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మరోవైపు బి.ఆర్.ఎస్ పార్టీ నుండి 21వ వార్డు కౌన్సిలర్ గా గెలిచిన నరాల శేఖర్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 13సీట్లతో పాటు ముగ్గురి చేరికలతో ప్రస్తుత బలం 16కి చేరింది. ఈ క్రమంలో మ్యాజిక్ ఫిగర్ 15దాటిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠం కైవసం చేసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. మరోవైపు చైర్మన్ పీఠంపై గంపెడు ఆశలతో పావులు కదిపినా బీజేపీ, బి.ఆర్.ఎస్ ఆశలపై నీళ్లు చల్లెలా అధికార కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర అభ్యర్థులను చేజారకుండా చూసుకోవడంతో ఇక వేములవాడ మున్సిపాలిటిపై అధికార పార్టీ జెండా ఎగరడం ఖాయం అనిపిస్తుంది. అట్లాగే చైర్మన్ రేసులో పుల్కం రాజు ఉండగా, వైస్ చైర్మన్ రేసులో నరాల శేఖర్, కుమ్మరి శిరీషల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## ఆంగ్లంపై పట్టు సాధించాలి

**- ఘనంగా సరోజినీ నాయుడు జయంతి**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష చాలా ప్రాముఖ్యం అని గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్ అన్నారు. భారత కవికోకిల సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరంలోనే కాకుండా సరోజినీ నాయుడు ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సమాజ చైతన్యం కోసం పాటు పడ్డారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయుడు సుల్తాన్ శ్రీనివాస్ ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆంగ్ల భాష ఉపాధ్యాయున్ని విద్యార్థులు పూలమాలలతో సన్మానించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల్లో డీలా పడ్డ ఎమ్మెల్యే వర్గం

## - పుంజుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాలలో శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఫలితాల్లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ డీలా పడ్డట్టు తెలుస్తుంది. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి కొంతకాలంగా పార్టీలో ఎదుర్కొంటున్న ఆటుపోట్లకు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఊరట నిచ్చినట్టయ్యింది. జగిత్యాలలో మొత్తం 50 వార్డులు ఉండగా 35 టిక్కెట్లు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు, 15 టిక్కెట్లు జీవన్ రెడ్డికి కేటాయించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ 23 స్థానాలు గెలుపొందగా ఇందులో 14 మంది ఎమ్మెల్యే వర్గీయులు 9 మంది జీవన్ రెడ్డి వర్గీయులు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ దక్కని జీవన్ వర్గీయులు 9 మంది స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో 35 టికెట్లు కేటాయించిన ఎమ్మెల్యే వర్గీయుల్లో14 మంది గెలుపొందగా జీవన్ రెడ్డి మద్దతుదారులు 18 మంది గెలిచారు. దీంతో పార్టీలో జీవన్ రెడ్డికి బలం చేకూరినట్టయ్యింది.

**- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సతీమణి ఓటమి**

పట్టణంలోని 26 వ వార్డులో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్, ప్రముఖ వైద్యులు డా. చంద్ర శేఖర్ గౌడ్ సతీమణి మాధవీ లత కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచి స్వతంత్ర అభ్యర్థి పులి రమ చేతిలో ఓటమిపాలయ్యారు. 2009 సంవత్సరంలో ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన డా. చంద్ర శేఖర్ గౌడ్ కనీసం వార్డు కౌన్సిలర్ గా కూడా గెలవకపోవడం అదికూడా స్వతంత్ర అభ్యర్థి చేతిలో ఓటమిపాలు కావడం పట్టణంలో చర్చానీయంశంగా మారింది

**- స్వంత వార్డులో పట్టు నిలుపుకొని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి**

పట్టణంలోని 41 వ వార్డుకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి తన స్వంత వార్డులో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు. ఇక్కడ జీవన్ రెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి గుండారపు సాయి కిరణ్ చేతిలో బీజేపీ అభ్యర్థి మ్యాన మహేష్ ఓడిపోయారు.

**- ఎమ్మెల్యే వార్డులో బీజేపీ విజయం**

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పుట్టి పెరిగిన 48 వ వార్డులో బీజేపీ అభ్యర్థి కొండ అరుణ లక్ష్మణ్ ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యే తన వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేక పోయారని చర్చ కొనసాగింది.

**- కొనసాగుతున్న క్యాంపు రాజకీయాలు**

జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం బిసి మహిళకు కేటాయించగా గతంలో ఆ పదవికి పోటీ పడిన 40 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అడువాల జ్యోతి లక్ష్మణ్ 43 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సమిండ్ల వాణి శ్రీనివాస్ లు గెలుపొందగా వీరికి మళ్లి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఎవరికి వారే క్యాంపు రాజకీయాలు కొనసాగిస్తున్నారు. అయితే పార్టీ అధిష్టానం ఆశీస్సులు ఎవరికో తెలియాల్సి ఉంది. కాగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పై జెండా ఎగురవేయడానికి సరిపడా స్థానాలు దక్కించుకోక పోవడంతో స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కోరడం తప్పనిసరిగా మారింది.

## జగిత్యాలలో గెలుపొందిన కౌన్సిలర్లు వీరే

1 చెట్టే గంగాధర్ - స్వతంత్ర
2 దయాల చంద్రకళ శంకర్ - స్వతంత్ర
3 రాగుల ప్రదీప్ - కాంగ్రెస్
4 క్యాదాసు నవీన్ - కాంగ్రెస్
5 వేముల శ్రీనివాస్ - బీజేపీ
6 చీటీ లక్ష్మీనారాయణ - స్వతంత్ర
7 కోరుకంటి రాము - బి ఆర్ ఎస్
8 తోట హరీష్ - బి ఆర్ ఎస్
9 వానరాశి మల్లవ్వతిరుమలయ్య స్వతంత్ర
10 చాంద్ పాషా - కాంగ్రెస్
11 దేవేందర్ నాయక్ - బిఆర్ఎస్
12 బోయినపల్లి ప్రశాంత్ రావు కాంగ్రెస్
13 సిరికొండ వరలక్ష్మీ - బీజేపీ రెబల్
14 బొల్లారపు స్వప్న - స్వతంత్ర
15 అల్లాల సరిత రమేష్ రావు కాంగ్రెస్
16 దుమాల రాజ్ కుమార్ - కాంగ్రెస్
17 ఖాజా కమాలుద్దీన్ - కాంగ్రెస్
18 కూతురు శేఖర్ కాంగ్రెస్
19 ఏనుగుల లావణ్య - స్వతంత్ర
20 కూతురు రాజేష్ - కాంగ్రెస్
21 సిరికొండ పద్మ స్వతంత్ర
22 అరవ లక్ష్మి - బీజేపీ రెబల్
23 మమత రెడ్డి - స్వతంత్ర
24 మ్యానపూరి పవిత్ర మహేష్ స్వతంత్ర
25 సామల్ల జమున - స్వతంత్ర
26 పులి రమ బీజేపీ రెబల్
27 గంగ లక్ష్మి రాజ్ కుమార్ కాంగ్రెస్
28 బైర్నేని భాగ్య -స్వతంత్ర
29 తోపారపు లావణ్య రజనీకాంత్ - కాంగ్రెస్
30 షాహినా బేగం కాంగ్రెస్
31 రాజీయొద్దీన్ - ఎం ఐ ఎం
32 బడుగు పద్మ రాజేందర్ - కాంగ్రెస్
33 పంబాల సుజాత రాము కాంగ్రెస్
34 అయూబ్ ఖాన్ - ఎం ఐ ఎం
35 జీనత్ పర్వీన్ మున్నా - స్వతంత్ర
36 జయ గంగ మల్లు కాంగ్రెస్
37 కొక్కు అనిత - బిజెపి
38 పిట్ట ధర్మరాజు - కాంగ్రెస్
39 బోలసాని శ్రీనివాస్ కాంగ్రెస్
40 అడువాల జ్యోతి - కాంగ్రెస్
41 గుండరపు సాయి కిరణ్ - కాంగ్రెస్
42 నిమ్మల నాగరాజు బి జె పి
43 సమీండ్ల వాణి - కాంగ్రెస్
44 ఆవారి పవిత్ర శివ కేసరి బాబు - బీఆర్ఎస్
45 జ్ఞానేశ్వర్ బి జె పి
46 అనీస్ కుతేజ్ -స్వతంత్ర జీవన్
47 మొహమ్మద్ వసికుద్దీన్ అన్సారీ - కాంగ్రెస్
48 కొండ అరుణ బీజేపీ
49 సిరిపురం శ్రీలత శ్రీనివాస్ - బిజెపి
50 మూలస్థం లావణ్య మహేష్ - కాంగ్రెస్

## ప్రశాంతంగా ముగిసిన ఐదు మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు.

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల:**



జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు . కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం నుంచే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిధించామని తెలిపారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, గుంపులుగా తిరగడం నిషేధించామన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి అంశంలోనూ అప్రమత్తంగా ఉండి,ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో అత్యంత అంకితభావం, వృత్తి నైపుణ్యంతో తమ బందోబస్తు విధులను నిర్వర్తించిన అన్ని యూనిట్ ఆఫీసర్లను, పోలీస్, హోంగార్డ్ సిబ్బందిని ఈసందర్భంగా ఎస్పీ అభినందించారు.

## గోపాల్ రావు పేటలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

### - నేచర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో..

### - డాక్టర్అగర్వాల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో డాక్టర్అగర్వాల్స్ కంటి హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మందులను కండ్ల కండ్ల అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పరుశు రాం గౌడ్ మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య గౌడ్ కర్ర ముకుంద రెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు కొమురయ్య గౌడ్ ఏగోలపు మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగర పాలకసంస్థ 2 వ సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు.

| | | |
|---|---|---|
| 1) | బారి అపర్ణ | బీజేపి |
| 2) | కొలగాని శ్రీనివాస్ | బీజేపి |
| 3) | సాధినేని లావణ్య | బీజేపి |
| 4) | బూపతి రవీంధర్ | బీజేపి |
| 5) | గాదె రూప | బీఆర్ఎస్ |
| 6) | మేకల వెంకటేష్ | బీజేపి |
| 7) | ఆకుల నందిని | ఇండిపెండెంట్ |
| 8) | కాలువ మల్లేషం | బీఆర్ఎస్ |
| 9) | పాడిశెట్టి వసంతలక్ష్మీ | కాంగ్రెస్ |
| 10) | సొగాని కొమురయ్య | ఇండిపెండెంట్ |
| 11) | ఆకుల నర్మధ | కాంగ్రెస్ |
| 12) | చొప్పరి జయశ్రీ | బీజేపి |
| 13) | తెల్ల లక్ష్మీ | ఇండిపెండెంట్ |
| 14) | గడ్డి ప్రదీప్ | బీఆర్ఎస్ |
| 15) | విప్పల సాయిజ్యాతి | పార్వడ్ బ్లాక్ |
| 16) | కాంతాల జగన్ రెడ్డి | కాంగ్రెస్ |
| 17) | వేముల కవిత | ఇండిపెండెంట్ |
| 18) | వాసాల రమేష్ | బీజేపి |
| 19) | సుధగోని మాధవి | బీఆర్ఎస్ |
| 20) | పర్వతం మల్లేషం | ఇండిపెండెంట్ |
| 21) | వరాల నర్సింగం | కాంగ్రెస్ |
| 22) | బండ రమణారెడ్డి | బీజేపి |
| 23) | గుమ్మడి రాజ్ కుమార్ | కాంగ్రెస్ |
| 24) | ఓంటెల సత్యనారాయణ | బీజేపి |
| 25) | గంట శ్రీనివాస్ | కాంగ్రెస్ |
| 26) | అంజన్ కుమార్ వైద్యుల | కాంగ్రెస్ |
| 27) | బోట్ల శ్యామల | ఫార్వర్డ్ బ్లాక్ |
| 28) | నున్నావత్ బాస్కర్ | కాంగ్రెస్ |
| 29) | సోమిడి వేణు ప్రసాద్ | బీజేపి |
| 30) | కల్లెపల్లి శారధ | కాంగ్రెస్ |
| 31) | ఎస్ డి ముకద్దర్ ఉస్సేన్ | బీఆర్ఎస్ |
| 32) | షేక్ యూసుఫ్ | బీఆర్ఎస్ |
| 33) | హీనా అఫ్రీన్ | కాంగ్రెస్ |
| 34) | సమీనా పర్వీన్ | ఇండిపెండెంట్ |
| 35) | సాధవేణి సుజాత | బీజేపి |
| 36) | తోట అనిల్ | బీజేపి |
| 37) | కేపిపి చంద్ర | బీజేపి |
| 38) | దేవసాని సరస్వతి | బీజేపి |
| 39) | మాసం గణేష్ | ఇండిపెండెంట్ |
| 40) | నలువాల పుష్పలత | బీఆర్ఎస్ |
| 41) | వేనంక రేణుక | బీజేపి |
| 42) | వై. సునీల్ రావు | బీజేపి |
| 43) | పొన్నం లక్ష్మీ గౌడ్ | బీజేపి |
| 44) | చాడగొండ కవిత | కాంగ్రెస్ |
| 45) | గుగ్గిళ్ల జయశ్రీ | బీఆర్ఎస్ |
| 46) | మల్లిఖార్జున్ రాజేంధర్ | కాంగ్రెస్ |
| 47) | గాజ రమా | బీజేపి |
| 48) | కర్ర పద్మ | బీజేపి |
| 49) | ఎన్నం లక్ష్మీ ప్రకాష్ | బీజేపి |
| 50) | బోయినపల్లి ప్రవీణ్ కుమార్ | బీజేపి |
| 51) | బండారి వేణు | బీజేపి |
| 52) | సరిల్ల రాజకుమారి | కాంగ్రెస్ |
| 53) | కొంపెల్లి స్వేత | బీజేపి |
| 54) | గొట్టెముక్కుల ఉమ రాణీ | బీజేపి |
| 55) | గుగ్గిళ్లపు మంజూల | బీజేపి |
| 56) | తాటి ప్రభావతి | బీజేపి |
| 57) | రమ్య శ్రీ | బీజేపి |
| 58) | సర్ధార్ రవీంధర్ సింగ్ | బీఆర్ఎస్. |
| 59) | మహ్మద్ మాజిద్ ఉస్సేన్ | ఇండిపెండెంట్ |
| 60) | నసీమ్ సుల్తానా | ఎంఐఎం |
| 61) | మహ్మద్ ఆథీఫ్ | ఎంఐఎం. |
| 62) | పెద్దపల్లి శ్రీ లేఖ | బీజేపి. |
| 63) | దేశ శిల్ప | బీజేపి. |
| 64) | శ్రీజా పడాల | కాంగ్రెస్. |
| 65) | మోసిన్ మొహియుద్దీన్ | ఎంఐఎం |
| 66) | వంగల పవన్ కుమార్ | బీజేపి |

# చొప్పదండి మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో ఎన్నికల ఫలితాలను అధికారులు కౌంటింగ్ నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ లో మొదట పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలను అధికారులు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ లలో 14 వార్డులలో వచ్చిన మొత్తం ఓట్లు 84, బిఆర్ఎస్ కు 15, కాంగ్రెస్ కు 40, బిజెపికి 28 వచ్చాయి. అనంతరం ఎన్నికలలో పోటీచేసిన పార్టీల వారీగా అధికారులు లెక్కింపు మొదలుపెట్టగా అభ్యర్థులు ఉత్కంఠ భరితంగా దడ పుట్టింది. 1 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన వడ్లూరి సరితకు409 ఓటు రాగా సమీప బిజెపిఅభ్యర్థి అయిన పెంచికల రమాదేవి కి 178 ఓట్లు రాగా, 231 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి సరిత గెలుపొందింది. 2వ వార్డ్ లో కాంగ్రెస్, బిజెపిల మధ్య ఓట్ల హోరాహోరీగా లెక్కింపు సాగగా, కాంగ్రెస్ అభ్యర్థి అయిన కొట్టే సునీతకు 367 ఓట్లు రాగా, సమీప బిజెపి అభ్యర్థి అయిన చేపూరి హేమకు 335 ఓట్లు వచ్చాయి. 32 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కొట్టే సునీత గెలుపొందగా, 3 వవార్డులో బిజెపి అభ్యర్థి అయిన చిల్ల అర్చనకు 483 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి అయిన మహేశుని సంధ్య కు 243 ఓట్లు రాగ, బిజెపి అభ్యర్థి 240 ఓట్లతో గెలిచింది. 4వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన కనుమల్ల రాజశేఖర్ కు 374 ఓట్లు రాగా, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి అయిన కొత్తూరి మహేష్ కు 304 ఓట్లు వచ్చాయి. 70 ఓట్ల




తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కనుమల్ల రాజశేఖర్ గెలుపొందారు. 5 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన వడ్లూరి అనూష కు 543 ఓట్లు రాగా, సమీప బీజేపీ అభ్యర్థి అయిన పెద్దెల్లి గీతాంజలి కి 246 ఓట్లు వచ్చాయి. 297 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి అనూష గెలుపొందగా, 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఓలు గత్తుల సురేష్ కు 473 ఓట్లు వచ్చాయి. సమీప బిజెపి అభ్యర్థి అయిన సార్ల కనకయ్యకు 353 రాగ 120 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ఓలుగత్తుల సురేష్ గెలుపొందారు. 7వ వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి అయినా కొత్త సుమలతకు 562 ఓట్లు రాగా, సమీప కాంగ్రెస్ అభ్యర్థి అయిన గోస్కుల నిర్మలకు 158 ఓట్లు వచ్చాయి. దీంతో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన కొత్త సుమలత 404 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 8 వ వార్డులో బిజెపి అభ్యర్థి అయిన రాజన్నల రాజుకు 355 ఓట్లు రాగా, సమీప కాంగ్రెస్ అభ్యర్థి రాజన్నల విజయకు 241 ఓట్లు వచ్చాయి. 114 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి రాజన్నల రాజు గెలుపొందారు. 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం రాజేందర్ రెడ్డి కి 2 85 ఓట్లు రాగా, సమీప బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్దెల్లి అనిల్ కుమార్ కు 266 ఓట్లు వచ్చాయి. ఉత్కంఠ భరితంగా సాగిన లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం రాజేందర్ రెడ్డి 19 ఓట్ల తేడాతో గెలుపొందారు. 10 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన గుర్రం సుజిత్ రెడ్డి కి 454 ఓట్లు రాగా, సమీప బీజేపీ అభ్యర్థి అయిన గుర్రం రాజశేఖర్ రెడ్డి కి 175 ఓట్లు వచ్చాయి. దీంతో 279 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం సుజిత్ రెడ్డి గెలుపొందారు. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన పిట్టల వెంకటేష్ కు 576 ఓట్లు రాగా, సమీప బిజెపి అభ్యర్థి అయిన అనుకారి సాయి కృష్ణకు 110 ఓట్లు వచ్చాయి. 466 భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల వెంకటేష్ గెలుపొందారు. 12వ వార్డులో కాంగ్రెస్,బిజెపి మధ్య ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి ముద్దం రాజేశ్వర్ కి 399 ఓట్లు రాగా, సమీప బిజెపి అభ్యర్థి అయిన బత్తిని కవితకు 370 ఓట్లు వచ్చాయి. 29 స్వల్ప ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి ముద్దం రాజేశ్వరి గెలుపొందారు. 13వ వార్డులో బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా లెక్కింపు సాగగా, బిజెపి అభ్యర్థి అయిన జిట్ట మంగకు 309 ఓట్లు రాగా, సమీప కాంగ్రెస్ అభ్యర్థి అయిన సింహాచలం తులసికి291 ఓట్లు వచ్చాయి. 18 ఓట్ల స్వల్ప మెజార్టీతో బిజెపి అభ్యర్థి జిట్ట మంగ గెలుపొందగా, 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన పెరుమండ్ల మానసకు 587 ఓట్లు రాగ, సమీప బిజెపి అభ్యర్థి అయిన సంఘ లహరికి 198 ఓట్లు వచ్చాయి. 389 మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పెరుమండ్ల మానస గెలుపొందారు. చొప్పదండిలో కాంగ్రెస్ బిజెపి మధ్యనే పోటీ నెలకొంది. 14 వార్డులలో 10 కాంగ్రెస్, బిజెపి 3, బి ఆర్ఎస్ 1 గెలువగా చొప్పదండి మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది.

# రామగుండంలో ఎరువుల ఉత్పత్తికి సంపూర్ణ సహకారం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్.ఎఫ్.సి.ఎల్) లో నిర్దేశిత యూరియా ఉత్పత్తి లక్ష్యానికి జిల్లా అధికార యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామ గుండం లోని ఎరువుల కర్మాగారం, గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో జిల్లా కలెక్టర్ సెంట్రల్ కంట్రోల్ రూమ్, ప్రిల్లింగ్ టవర్, బ్యాగింగ్, లోడింగ్, డిస్పాచ్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుత యాసంగి సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 2,14,223 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినందుకు గాను ఆర్.ఎఫ్.సి.ఎల్ అధికారులను కలెక్టర్ అభినందించారు. రైతులకు వ్యవసాయ సీజన్‌లో సమయానుకూలంగా, తగిన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉంచినందుకు సంస్థ యాజమాన్యం, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు.



ఉత్పత్తి, రవాణా పరిస్థితులను సమీక్షించిన అనంతరం, పీక్ డిమాండ్ సమయంలో తెలంగాణ రైతులకు యూరియా నిరంతర సరఫరా జరుగేలా ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్.ఎఫ్.సి.ఎల్ యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తామని, స్థిరమైన ఉత్పత్తి , సమయపాలిత ఎరువుల సరఫరా ద్వారా రైతు సమాజానికి మద్దతుగా పనిచేస్తామని పునరుద్ఘాటించింది. అనంతరం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ జరుగుతున్న రినోవేషన్ పనులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు నిలబడి వేచి చూసే అవసరం రాకుండా అదనపు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మందుల కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని, అవసరమైన రాక్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, వైద్యులు రాజు, అరుణ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ హవా.... అతి పెద్దపార్టీగా అవతరణ

**- బి.ఆర్.ఎస్,కాంగ్రెస్ చెరో మూడు,స్వతంత్ర అభ్యర్థి ఒకరు విజయం**
**- మున్సిపల్ పీఠంపై ఉత్కంట.**

**సూర్య,రాయికల్**

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభర్ధులు 5గురు గెలవడం తో రాయికల్ లో బీజేపీ హవా కొనసాగింది. అధికార పార్టీ కాంగ్రెస్ 3, బి.ఆర్.ఎస్ 3,స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలిచారు.దీంతో మున్సిపల్ హంగ్ గా ఏర్పడింది.మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందా అని ఉత్కంట నెలకొంది.గెలిచిన అభ్యర్థులు.1వార్డు లో తోపారపు ప్రశాంతి (బీజేపీ), 2వార్డు లో కట్కం రవి(బి ఆర్ ఎస్),3వార్డు లో భూక్యా రాకేష్ నాయక్ (కాంగ్రెస్),4వార్డు లో తురగా సౌజన్య రెడ్డి (బి ఆర్ ఎస్), 5వార్డులో కునారపు మానస (బీజేపీ),6వార్డు లో వేముల మౌనిక (బీజేపీ),7వార్డులో ఎలిగేటి లతిక (బిఆర్ఎస్),8వార్డులో పల్లికొండ గంగాధర్(కాంగ్రెస్),9వార్డు లో బత్తిని మహేశ్వరీ (స్వతంత్ర),10వార్డులో మచ్చ గంగలక్ష్మి (కాంగ్రెస్), 11వార్డులో పుర్రె శ్రీధర్ (బీజేపీ),12వార్డులో కల్లెడ ధర్మపురి (బీజేపీ) గెలుపొందారు.కాగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ పీఠంను పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ కైవసం చేసుకుంటుందా లేక అధికార పార్టీ కాంగ్రెస్ లేదా బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందా అనేది సందిగ్ధం నెలకొంది.



## హుజురాబాద్‌లో కౌన్సిలర్లుగా విద్యావంతులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పలువురు ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు విజయం సాధించారు. ఐదో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన బండ సింధుజ ఎంబీఏ చదివింది. 18వ వార్డు కౌన్సిలర్ గా రెండవసారి విజయం సాధించిన ప్రతాప మంజుల ఎంఎస్సీ(జువాలజీ), బీఈడీ చదవడం కాకుండా, ప్రైవేటు కాలేజీలో లెక్చరర్ గా పనిచేసింది. 20వ వార్డు కౌన్సిలర్ గా బిజెపి అభ్యర్థినిగా విజయం సాధించిన దామెర అనూష బీటెక్ పూర్తి చేసింది.21వ వార్డు బిజెపి అభ్యర్థిగా విజయం సాధించిన పంజాల మనోజ్ డిగ్రీ చదివాడు. 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన వడ్లూరి శ్రీలేఖ గ్రాడ్యుయేషన్ చేసింది. 23వ వార్డు బిజెపి అభ్యర్థిగా విజయం సాధించిన కాళిదాస్ లక్ష్మీ దుర్గ ఎంసీఏ పూర్తి చేసి లెక్చరర్ గా పనిచేసింది. 30 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా విజయం సాధించిన రోంటాల సుహాసిని ఎం ఫార్మసీ చేసి ప్రైవేటు కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తుంది. కాగా ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మిడిగేరి వినీత , 13 వ వార్డు లో ఎమ్మె బీఈడీ చేసి ప్రైవేటు టీచర్ గా పని చేస స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసిన యేముల పుష్పలత లు పరాజయం పొందారు.ఈసారి ఎన్నికల్లో విద్యావంతులు అధికంగా విజయం సాధించడం పట్ల విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని పైడిమడుగు గ్రామంలో కొత్తగా ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు, రైతు నేమిళ్ల ఆనందం తోటలలో మొక్కలు నాటి రైతులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కొత్తగా ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరుతూ ఆయిల్ పామ్ వలన కలిగే లాభాలను వివరంగా సలహాలను తెలియజేశారు, ఆయిల్ పామ్ సాగు మేలుకువలు నీటి మరియు ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్,లోహియా కంపెనీ ప్రతినిది వనోజ్ రెడ్డి, ఎఇఒ, రాఘవేంద్ర హెచ్ఇవో అన్వేష్,రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలకు ఎలిగేడు శివాలయం ముస్తాబు

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శివాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అందంగా ముస్తాబవుతోంది. ఆలయ ప్రాంగణం అంతటా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలు, రంగురంగుల సీరియల్ లైట్లు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేస్తూ వేడుకలకు సిద్ధం చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో శుభ్రత పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.మహాశివరాత్రి రోజున భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండటంతో ఆలయ వ్యక్తిగత సిబ్బంది (పర్సనల్) అవసరమైన పనులను పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. ఆలయ ప్రాంగణంలో తాగునీటి సదుపాయం, ప్రత్యేక క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు వంటి అంశాలను సమగ్రంగా అమలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపడుతున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ మహాశివరాత్రి శివభక్తులకు అత్యంత పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. భక్తులు సుఖసౌకర్యాలతో స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పంచాయతీ తరఫున ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శివాలయం అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా మహాశివరాత్రి రోజున ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, భజన కార్యక్రమాలు, జాగరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు నియమ నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా దర్శనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ పి ఈ టి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## - జిల్లా విద్యాధికారి కె. రాము



**సూర్య వెల్గటూర్**

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి కె రాము పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వెల్గటూరు మండలంలోని రాజక్కపల్లి, కప్పారావుపేట పాఠశాలలను సెక్టోరల్ అధికారి (అకాడమిక్ మానిటరింగ్ అధికారి) చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. బోర్డుపై లెక్కలు చేయించడం, ఆంగ్ల పదాలు, వర్ణమాల రాయించడం వంటివి పరీక్షించారు. విద్యార్థుల సామర్థ్యాలకు ఆయన ఆశ్చర్యపోయాడు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న తొలిమెట్టు వంటి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు గంగరాజం, రోజాలను అభినందించి శాలువాలతో సత్కరించారు. విద్యార్థుల ప్రగతి కోసం ఉపాధ్యాయులు పోటీ తత్వంతో పని చేయాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సహకరించాలని సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం కోరారు. విద్యార్థుల అభ్యసన సామాగ్రి కోసం సర్పంచ్ రూ.2000 విరాళాన్ని ప్రకటించారు. అనంతరం జిల్లా విద్యాధికారిని సర్పంచ్ మల్లేశం శాలువాతో సత్కరించారు. కప్పారావుపేట పాఠశాల సందర్శించి వరుసగా గైర్హాజర్ అవుతున్న విద్యార్థులపై దృష్టి సారించి రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, దాతలను ప్రోత్సహించి విద్యార్థులకు అవసరమైన వనరులు సమకూర్చాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంఈఓ బోనగిరి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు రాధిక, కార్యదర్శి ప్రవంతి, అంగన్వాడి టీచర్ తిరుమల, సి ఆర్ పి వైద్య వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎగువ ప్రాంత రైతులకు సాగు నీరు అందించాలి

## - పెద్ద లింగాపూర్ సర్పంచ్ గన్నేరశీ వసంత నర్సయ్య - మత్తడి జలంలో సర్పంచ్ పూజలు



**సూర్య, ఇల్లంతకుంట**

ఎగువ ప్రాంతంలో రైతులు వేసుకున్న పంటలకు సాగు నీరందించాలని పెద్ద లింగాపూర్ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య కోరారు. శుక్రవారం మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామశీ లోని బతుకమ్మ చెరువులోకి రంగనాయక సాగర్ ఎల్ ఎం 6 కాల్వ ద్వారా రావడంతో నిండి మత్తడి పారడంతో మైసమ్మ గుడి వద్ద జలాలకు సర్పంచ్, ఉప సర్పంచ్,పలువురు రైతులు కలిసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెద్ద లింగాపూర్లోని 50 శాతం భూములు ఏలాంటి కరువు లేకుండా సాగవుతున్నాయని, మెట్ట ప్రాంతం పై ఉన్న 50 శాతం భూములు ఫిబ్రవరి మాసం నుండే నీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయన్నారు. రంగనాయక సాగర్ ఎల్ ఎం 6 ఫీడర్ ఛానల్ పూర్తి నిర్మాణం చేపడితే పెద్ద లింగాపూర్, రామోజీపేట, చిక్కుడువానిపల్లి, వెల్జిపూర్, తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాల భూములు సాగులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ స్పందించి తక్షణమే నిధులు మంజూరు చేసి కాలువ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తక్షణమే స్పందించి పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లవేని రమేష్, వార్డు మెంబర్ లింగంపల్లి అనిల్ కుమార్,మాతిరెడ్డి రవీందర్ రెడ్డి, సుద్దాల రామయ్య, ఎద్దు నాగరాజు, మాతిరెడ్డి నవీన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో కాంగ్రెస్ విజయకేతనం.. బోయినపల్లిలో సంబరాలు..

## - ఇదే జోష్ తో జెడ్పిటిసి ఎంపీపీ విజయకేతనం ఎగరవేస్తాం..



**సూర్య బోయినపల్లి**

మున్సిపల్ ఎన్నికల ఫలితలలో భాగంగా చొప్పదండి శాసనస్యులు మేడిపల్లి సత్యం నాయక త్వంలో చొప్పదండి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో 85% కి పైగా కార్పొరేషన్ లను మున్సిపాలిటీ లను కైవసం చేసుకున్న సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్ లు పంపిణి చేసి ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని ఆధరించి కాంగ్రెస్ పార్టీ కి ప్రజా ప్రభుత్వనికి అండగా నిలిచిన చొప్పదండి పట్టణ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు, ధన్యవాదములు రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండల ప్రజల అందరి సహకారంతో విజయం సాధిస్తాం మండలంలోని ఎంపీపీ జడ్పిటిసి స్థానాన్ని కైవాసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్,సర్పంచ్ లు నల్ల మోహన్, ఏనుగుల కనుకయ్య, ఉయ్యాలా శ్రీనివాస్, కొడగాని వెంకటేష్, గంగాధర లక్ష్మన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డీ,మండల కాంగ్రెస్ నాయకులు మెరుపుల మహేష్, సంబ లక్ష్మిరాజ్యం, సత్యనారాయణ రెడ్డీ, ధర్మయ్య, సువిన్ యాదవ్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, చంద్రగిరి వెంకటేష్, చంద్రయ్య, మునిందర్, జగిరి వెంకటేష్,నేరెళ్ల అంజయ్య, ధనుంజయ్, దిలీప్ రెడ్డీ మరియు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ అమరేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు సాగర్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆశీనులు గావించి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అగమశాస్రం ప్రకారం నిర్వహించారు. కంకణాధారణ, యజ్ఞోపవేదం, జీలకర్ర బెల్లం,మంగళ్యధారణ,ముత్యాలతలంబ్రాలు వంటి ఘట్టాలు నిర్వహించి,స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సూర్య,చంద్ర,నక్షత్ర కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ మీది కవిత–గోపి,ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు,బండారి గంగాధర్, నక్క వెంకటేశం,గాడిపెల్లి లక్ష్మీ నారాయణ, ధ్యావనపల్లి రాజయ్య, గుర్రం చంద్రయ్య, పెద్దూరి భరత్, గాడిపెల్లి మహేష్, గంట్యాల రాజేందర్, శివరాజం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బురహన్ మియా పేట్ గ్రామ శివారులోని జాతీయ పక్షి నెమలిని రక్షించిన ఆటో డ్రైవర్

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని బురహన్ మియా పేట్ శివారులో శుక్రవారం అనారోగ్యంతో పడిఉన్న జాతీయ పక్షి నెమలిని స్థానిక ఆటో డ్రైవర్ అనిల్ తన స్నేహితులతో కలిసి రక్షించి అటవీశాఖ అధికారులకు అప్పగించిన ఘటన చోటుచేసుకుంది. సుల్తాన్పూర్ నుండి గర్రెపల్లి వైపుకు వస్తుండగా రోడ్డు పక్కన ఉన్న పొలాల పొంటిగట్లపై నెమలి అస్వస్థతతో పడి ఉండడాన్ని అనిల్ గమనించారు. నెమలి కదలలేని స్థితిలో ఉండటంతో వెంటనే వాహనాన్ని ఆపి, తోటి స్నేహితుల సహాయంతో జాగ్రత్తగా రక్షించారు. అనంతరం ఫారెస్ట్ ఆఫీసర్‌కు సమాచారం అందించి నెమలిని అప్పగించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ ఆఫీసర్ రామ్మూర్తి మాట్లాడు తూ జాతీయ పక్షిని కాపాడటంలో చొరవ చూపిన అనిల్,చక్రధర్‌ను అభినందించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. తదుపరి నెమలిని సుల్తానాబాద్ లోని వెటర్నరీ హాస్పిటల్ కు తరలించి వైద్య చికిత్స అందించారు. చికిత్స పూర్తయ్యిన అనంతరం సంరక్షణ కోసం వసంతనగర్‌లోని డీర్ పార్క్, కేర్ సెంటర్ సిబ్బందికి అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు.

# ఇంగ్లీష్ ఈజ్ ఆన్ ఇంటర్నేషనల్ లాంగ్వేజ్

## - డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి

**సూర్య చొప్పదండి**



చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆంగ్ల భాష అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్నందున విద్యార్థులందరూ ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని తద్వారా ప్రపంచంతో కమ్యూనికేట్ చేయవచ్చన్నారు. ఈ రోజుల్లో మంచి ఉద్యోగం పొందాలంటే ముఖ్యంగా ఐటీ,కార్పొరేట్, బ్యాంకింగ్,ఎయిర్‌లైన్స్ వంటి రంగాల్లో ఇంగ్లీష్ మాట్లాడే సామర్థ్యం ఒక అదనపు అర్హతగా ఉపయోగపడుతుందన్నారు. ఇంగ్లీషు భాష మన మాతృభాషకు ప్రత్యామ్నాయం కాదని అది మనకు అదనపు శక్తనీ ,మాతృభాష మనకు మూలం అయితే,ఇంగ్లీషు మనకు ప్రపంచానికి వెళ్లే మార్గమన్నారు. కాబట్టి విద్యార్థులు ఇంగ్లీషును భయపడకుండా,ప్రేమతో నేర్చుకుంటే భవిష్యత్తు అవకాశాలు మరింత విస్తరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుధారాణి, శారద ఆంగ్ల భాషలో పలు నాటికలను విద్యార్థులచే ప్రదర్శింపజేశారు.

# కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

## - 33 సీట్లలో 18 కైవసం - మున్సిపాలిటీపై పూర్తి పట్టు

**సూర్య కోరుట్ల**



కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది. మొత్తం 33 వార్డులకు గాను 18 స్థానాలు గెలుచుకొని మున్సిపాలిటీపై స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీ ముందంజలో కొనసాగింది. రెండో రౌండ్ ముగిసే సరికి కాంగ్రెస్ 17 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, తుదిరౌండ్‌లో మరో సీటు దక్కించుకొని మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ పార్టీ 9 స్థానాలు, బీజేపీ 6 స్థానాలు గెలుచుకోగా, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో పట్టణంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఎన్నికల్లో గెలుపొందిన వివిధ పార్టీ అభ్యర్థుల వివరాలు…జల మాధవి (బీఆర్ఎస్), ఉమ్మర్ కౌసర్ (కాంగ్రెస్), మోర్తాడ్ లక్ష్మీ నారాయణ (కాంగ్రెస్), తెడ్డు శ్రీజ (కాంగ్రెస్), సురుపాక రమాదేవి (బీజేపీ), మేడిపల్లి శిరీష (కాంగ్రెస్), గుగ్లావత్ శ్రీకాంత్ (బీజేపీ), తోట గంగాధర్ (కాంగ్రెస్), ఎడ్ల జల (కాంగ్రెస్), దాసరి సునీత (కాంగ్రెస్), కస్తూరి లక్ష్మీ నారాయణ (బీజేపీ), గడ్డమీది పవన్ (కాంగ్రెస్), తిరుమల వసంత (కాంగ్రెస్), రెంజర్ల కళ్యాణి (కాంగ్రెస్), బాబా (బీఆర్ఎస్), పొట్ట సురేందర్ (బీఆర్ఎస్), సోగ్రభి (కాంగ్రెస్), రహీం (కాంగ్రెస్), మహమ్మద్ మోసిన్ (బీఆర్ఎస్), లక్ష్మీ నారాయణ (కాంగ్రెస్), సహనజ్ సుల్తానా (స్వతంత్ర), టేకుల నరేష్ (బీఆర్ఎస్), పుప్పాల ఉమాదేవి (కాంగ్రెస్), శీలం జయలక్ష్మి, కలల రాధ (బీజేపీ), అన్నం లావణ్య (కాంగ్రెస్), తిరుమల వాసు (బీజేపీ), కొక్కెర వెంకటేష్ (బీఆర్ఎస్), యాటం పద్మ (కాంగ్రెస్), షాహిద్ (కాంగ్రెస్), వెలుగురి శ్వేత (బీఆర్ఎస్), వాసీం (బీఆర్ఎస్), రుద్ర సుజాత (బీజేపీ). ఈ ఫలితాలతో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ రూపుదిద్దుకుంది. చైర్‌పర్సన్ ఎన్నికపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది.

**- మొదట బీఆర్ఎస్- ఆ తర్వాత కాంగ్రెస్...**

ఎన్నికల కౌంటింగ్ మొదలయిన మొదటి రౌండ్ లో బీఆర్.ఎస్ మోజార్టీ సాధించగా ఆ తర్వాత కాంగ్రెస్ పుంజుకుంది,చైర్మెన్ పదవికి స్పష్టమైన మోజార్టీ రావటంతో కాంగ్రెస్ అభ్యర్థి చైర్మెన్ గా ఎన్నికకానున్నారు.

**చైర్మెన్ గా ఎవరికి అవకాశం?....**

కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయడంతో ఇప్పుడు చైర్మన్ గిరికి ఎవరు పోటీలో ఉన్నారని ఆసక్తి నెలకొంది, ముఖ్యంగా గతంలో చైర్మన్గా చేసిన అన్నం లావణ్య అనిల్, శీలం జయలక్ష్మి వేణు, తిరుమల వసంత గంగాధర్, ఉప్పల ఉమాదేవి ప్రభాకర్,పోటిపడుతున్నట్టు సమాచారం. మరీ మహిళ చైర్మెన్ ఎవరిని వరిస్తుందో చూడాలి...

# జమ్మికుంట మున్సిపల్ ఫలితాలు..

## - ఏ పార్టీకి దక్కని మెజార్టీ

**సూర్య జమ్మికుంట**




శుక్రవారం వెల్లడైనా జమ్మికుంట మున్సిపల్ ఫలితాలలో ఏ పార్టీకి మెజార్టీ దక్కలేదు మొత్తం 30 వార్డులకు గాను 12 టీఆర్ఎస్ 10 కాంగ్రెస్ 4 బిజెపి పార్టీలు గెలుచుకున్నాయి ముగ్గురు ఇండిపెండెంట్ లో ఒక్కరు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి గెలుపొందారు ఒకటో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి సమీప కాంగ్రెస్ అభ్యర్థి సంగీతపై 265 మెజార్టీతో గెలుపొందారు రెండో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి పోలేని శిల్ప కాంగ్రెస్ అభ్యర్థి పాతకాల శ్వేత పై 249 మెజార్టీతో గెలుపొందారు మూడో వార్డులో బిజెపి అభ్యర్థి రాజకుమారి కాంగ్రెస్ అభ్యర్థి గీతపై 59 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు నాలుగో వార్డ్ లో బి ఆర్ ఎస్ అభ్యర్థి పోలేని అజయ్ రావు కాంగ్రెస్ అభ్యర్థి కోనారెడ్డి పై మూడు ఓట్లతో గెలుపొందాడు ఐదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి సునీత బి ఆర్ ఎస్ అభ్యర్థి జ్యోతి పై 134 ఓట్లతో గెలుపొందారు ఆరో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీపతి స్వర్ణలత బిఆర్ఎస్ అభ్యర్థి విజయలక్ష్మిపై 159 ఓట్లతో ఏడో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ఫిరోజ్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కౌశిక్ పై 106 ఓట్లతో ఎనిమిదో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కొలుగూరి సురేష్ బిజెపి అభ్యర్థి దుర్గం సోని పై 25 ఓట్లతో గెలుపొందారు 9వ వార్డులో పొనగంటి రాము బిజెపి అభ్యర్థి రవి పై 204 ఓట్లతో గెలుపొందారు పదవ వార్డులో బిజెపి అభ్యర్థి దూరపాటి చందన కాంగ్రెస్ అభ్యర్థి శీలం సంధ్య పై 143 ఓట్లతో గెలుపొందారు 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పొనగంటి విష్ణువర్ధన్ బిఆర్ఎస్ అభ్యర్థి సంపత్ పై 71 ఓట్లతో గెలుపొందాడు 12వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చుంచు రమాదేవి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి నేదురు అనూష పై 59 ఓట్లతో 13 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎగిత సుజాత బిజెపి అభ్యర్థి కొమ్ము సుజాత పై 159 ఓట్లతో 14 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మైస శిరీష కాంగ్రెస్ అభ్యర్థి కళ్యాణి పై 14 ఓట్లతో 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పాతకాల మౌనిక బిజెపి అభ్యర్థి ఆకునూరి సుధారాణిపై 209 ఓట్లతో 16 వార్డులో బి.ఆర్.ఎస్ అభ్యర్థి సురంజన్ బిజెపి అభ్యర్థి ప్రశాంత్ పై 91 ఓట్లతో 17 వ వార్డులో ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి బత్తుల లక్ష్మయ్య బిఆర్ఎస్ అభ్యర్థి పోడేటి రామస్వామి 8 ఓట్లతో 18 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కుతాడి తిరుపతి బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ పై 104 ఓట్లతో 19 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ముంతాజ్ అహ్మద్ కాంగ్రెస్ అభ్యర్థి దేశిని కోటిపై 105 ఓట్లతో 20 వార్డులో బిజెపి అభ్యర్థి గుర్రం కావ్య కాంగ్రెస్ అభ్యర్థి ఉషా పై 209 ఓట్లతో 21 వార్డులో చింతల శ్రీనివాస్ బీజేపీ అభ్యర్థి కుమార్ పై 55 ఓట్లతో 22వ వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి మంద రాధా కాంగ్రెస్ అభ్యర్థి పొనగంటి శారద పై 52 ఓట్ల తో 23వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ములుగు దిలీప్ బి ఆర్ ఎస్ అభ్యర్థి రాధిక పై 101 ఓట్లతో 24 వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ములుగు ప్రణీత ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి రాగ రవళి పై 22 ఓట్లతో 25 వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి బచ్చు మాధవి కాంగ్రెస్ అభ్యర్థి వాసవి పై 104 ఓట్లతో 26వ వార్డులో దిడ్డి కోమల బిజెపి అభ్యర్థి విజయ పై 262 ఓట్లతో 27వ వార్డులో బిజెపి అభ్యర్థి శీలం శ్రీనివాస్ బిఆర్ఎస్ అభ్యర్థి గాజుల భాస్కర్ పై 68 ఓట్లతో 28వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఒగ్గు రమేష్ బిఆర్ఎస్ అభ్యర్థి తిరుపతి పై 83 ఓట్లతో 29 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల రాజు బిఆర్ఎస్ అభ్యర్థి అశోక్ పై 68 ఓట్లతో 30 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చందరాజు బిఆర్ఎస్ అభ్యర్థి రవీందర్ పై 53 ఓట్లతో గెలుపొందారు.

## సిరిసిల్ల హైట్రిక్...బిఆర్ఎస్ పరిపాలనకు రెఫరండం

**సూర్య సిరిసిల్ల టౌన్**

అధికార పార్టీకి చెంప చెల్లుమనే విధంగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పునిచ్చారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను భయభ్రాంతు లకు గురిచేసినప్పటికీ ప్రజలంతా కేటీఆర్ వైపేనని దీనికి ఈ ఎన్నికలే నిదర్శనమని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు.తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారం లో ఉన్నప్పుడు ప్రజలు రెండుసార్లు మున్సిపల్ చైర్మన్ అవకాశమిచ్చారని,అధికారంలో లేకున్నా ఈసారి మళ్లీ కేటీఆర్ నాయకత్వమే కావాలని మున్సిపల్ నీ బిఆర్ఎస్ కి అప్పగించారని హైట్రిక్ విజయం సాధించామని అన్నారు.అధికార పార్టీ టిఆర్ఎస్ నాయకులను పోలీసుల ఎన్ని బెదిరింపులకు పాల్పడినప్పటికీ మొక్కవోని ధైర్యంతో టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ముందుకు నడిచి ప్రజా తీర్పులో విజయం సాధించారని అన్నారు. పదేళ్లపాటు కేటీఆర్ సిరిసిల్లకు చేసిన అభివృద్ధిని చూసి తిరిగి మళ్లీ పట్టం కట్టారని సిరిసిల్ల ఓటర్లకు తోట ఆగయ్య కృతజ్ఞతలు తెలిపారు.సిరిసిల్ల పద్మశాలి నేత కార్మికులను,ఆసాములను, యజమానులను అధికార పార్టీ నాయకులు అడుగడుగున బెదిరింపులకు పాల్పడ్డారని అయినా ప్రజలంతా తమ వైపే ఉన్నందుకు వారందరికీ శిరసు వచ్చి నమస్కారం తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస,పోస్టర్ మేకింగ్,క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ సరోజినీ నాయుడు స్వాతంత్రం రావడానికి పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు.జాతివేరని,దేశం వేరని నువ్వు వేరని విడిగా ఉండకు,నీకు జరిగితే దేశానికి జరిగినట్టే,దేశం అనుభవించే బానిసత్వం నీవు అనుభవించవలసినదే అంటూ దేశమంతా తిరిగి,దేశభక్తి నూరిపోసిన గొప్ప మహిళా అని అన్నారు.ఆమె మంచి రచనలు కూడా చేసిందని,కవిగా సాహిత్య కృషికి గాంధీజీ నైటింగేల్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు పొందినదని,ఆంగ్లంపై మక్కువ ఎక్కువగా ఉండడం వల్ల భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా తన ఆంగ్ల భాష ద్వారా వ్యాపింపజేసిందన్నారు.ఆమె జన్మదిన పురస్కరించుకుని దేశమంతా ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులైన మండలోజు రవీందర్,సామల్ల గంగాధర్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్,సత్యనారాయణ, గంగాజమున,అలీ రాజా,తిరుమల,వనిత,పద్మజ, నాగరాజు,శ్రీకాంత్,యాస్మిన్,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి మున్సిపల్ లో కాంగ్రెస్ విజయకేతనం

### - చాలెంజ్ చేసి విజయం సాధించిన మంత్రి అడ్లూరి

### - 15 స్థానాలకు 15 కాంగ్రెస్ కైవసం

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేసింది. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కే ఎన్ఆర్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు జరుపగా ధర్మపురి మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్ అభ్యర్థులకు 15 మంది కాంగ్రెస్ అభ్యర్థులే విజేతలుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గ కేంద్రమైన ధర్మపురి మున్సిపాలిటీలో 15 కౌన్సిలర్ స్థానాలకు 15 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రచార సభలలో ఛాలెంజ్ చేసి తన మాటను నిలబెట్టుకున్నారు.1వ వార్డ్ అయ్యోరి వేణుగోపాల్(కాంగ్రెస్), 2వ వార్డు సంగనభట్ల సంతోషి ( కాంగ్రెస్), 3వ వార్డు ఇందారపు రామయ్య ( కాంగ్రెస్), 4వ వార్డ్ కొమురెల్లి పవన్(కాంగ్రెస్), 5వ వార్డు వేముల నాగలక్ష్మి (కాంగ్రెస్), 6వ వార్డు ముడుసుల ప్రశాంత్ (కాంగ్రెస్), 7వ వార్డ్ వంకుదోత్ విజయ్ బాబు(కాంగ్రెస్), 8వ వార్డు జంజిరికాని సువర్ణ ( కాంగ్రెస్ ),9వ వార్డు వీరవేణి నాగలక్ష్మి ( కాంగ్రెస్ ), 10వ వార్డ్ సంగి ఆనంద్(కాంగ్రెస్), 11వ వార్డు జక్కు పద్మ (కాంగ్రెస్), 12వ వార్డు చుక్క సంధ్య (కాంగ్రెస్), 13వ వార్డ్ -- చిపిరిశెట్టి రాజేష్ (కాంగ్రెస్), 14వ వార్డు వేముల రమాదేవి ( కాంగ్రెస్), 15వ వార్డు ఒజ్జెల లక్ష్మణ్ (కాంగ్రెస్) విజయం సాధించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు తమ గెలుపుకు సహకరించిన ధర్మపురి ప్రజలకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహణ

**సూర్య - ఎలిగేడు**

నర్సాపూర్ గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 9 నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల భాగంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నర్సాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టబడింది. గ్రామస్థులు, బ్యాంకు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సదస్సులో బ్యాంకు అధికారులు ఖాతాదారులకు సైబర్ క్రైమ్ మోసాల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా వివరించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు వ్యక్తిగత బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సందేహాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే బ్యాంకును సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా సి.కె.వై.సి ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఖాతాదారు తమ బ్యాంక్ ఖాతాకు కేవైసీ అప్డేట్ తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలియజేశారు. ఆధార్, పాన్, మొబైల్ నంబర్ వంటి వివరాలను సక్రమంగా నవీకరించుకోవడం ద్వారా ఖాతా లావాదేవీలలో ఎలాంటి అంతరాయాలు రాకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నర్సాపూర్ శాఖ మేనేజర్ శ్రీవాణి, సి.ఎఫ్.ఎల్ జ్యోతి, నర్సాపూర్ గ్రామ వి.ఓ.ఏ సునీత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.